జాతీయ తెలుగు దినపత్రిక
# ప్రజా జ్యోతి
ప్రతిఅక్షరం - ప్రజల కోసం
ఖమ్మం
శనివారం 14 సెప్టెంబర్ 2024



ప్రజా చట్టాల రూపకల్పనలో కమ్యూనిస్టులే కీలకం

మార్క్సిజం విలువల కోసం పనిచేసిన మహోన్నత వ్యక్తి : సీపీఐ (ఎం) జిల్లా కార్యదర్శి నున్నా నాగేశ్వరరావు

సీతారాం కమ్యూనిస్టులకు ఓ ధైర్యం : సీపీఐ రాష్ట్ర కార్యదర్శివర్గ సభ్యులు బాగం హేమంతరావు

భారత రాజ్యాంగ పీఠికలో అంశాల ఆధారంగా రచనలు : ఐలూ రాష్ట్ర కార్యదర్శి కొల్లి సత్యనారాయణ

కమ్యూనిస్టులు లేకపోతే ఈ దేశానికి భవిష్యత్ ఉందా? నిరూపించిన నేత : సీపీఐ (ఎం) రాష్ట్ర నాయకులు పి.సోమయ్య

సీపీఐ (ఎం) ఖమ్మం జిల్లా కమిటీ ఆధ్వర్యంలో సీతారాం ఏచూరి సంస్మరణ సభ

# ఏచూరి దేశానికి దిశానిర్దేశం








**ఖమ్మం, సెప్టెంబర్ 13 (ప్రజా జ్యోతి)**

దేశానికి దిశానిర్దేశం చేసే అనేక చట్టాల రూపకల్పనలో కమ్యూనిస్టులు కీలకంగా వ్యవహరించారు.. వాటిలో సీతారాం ఏచూరి పాత్ర ఎనలేనిదని సీపీఐ(ఎం) జిల్లా కార్యదర్శి నున్నా నాగేశ్వరరావు పేర్కొన్నారు. మార్క్సిజం విలువల కోసం పనిచేసిన మహోన్నత వ్యక్తి ఏచూరి అని కొనియాడారు. సీపీఐ(ఎం) రాష్ట్ర కమిటీ సభ్యులు యర్రా శ్రీకాంత్ అధ్యక్షతన ఖమ్మంలోని సుందరయ్య భవనంలో శుక్రవారం నిర్వహించిన అఖిల భారత సీపీఐ(ఎం) కార్యదర్శి సీతారాం ఏచూరి సంస్మరణ సభకు వివిధ పార్టీల నాయకులు హాజరయ్యారు. సీతారాం ఏచూరి మృతికి సంతాపంగా ఆయన చిత్రపటం వద్ద పూలు ఉంచి నివాళి అర్పించారు. అనంతరం జరిగిన సభలో నున్నా నాగేశ్వరరావు ప్రసంగించారు. భారతదేశ వామపక్ష ఉద్యమంలో ఓ అరుణతార రాలిందని, ఓ సిద్ధాంతకర్త, ఓ దార్శనికుణ్ణి దేశం కోల్పోయిందని అన్నారు. ఆర్థిక, సామాజిక అసమానతలు లేని సమసమాజ స్థాపనకు కమ్యూనిస్టు నేతగా సీతారాం ఏచూరి చేసిన కృషి ఎనలేనిదన్నారు. లౌకిక, వామపక్ష పార్టీలను సమన్వయం చేస్తూ విచ్ఛిన్నకరవాదులను, ఫాసిస్టు పాలనకు వ్యతిరేకంగా కమ్యూనిస్టులు పోరాటం సాగిస్తున్న తరుణంలో సీతారాం ఏచూరి మృతి చెందడం విషాదకరమని పేర్కొన్నారు. దేశంలో మతతత్వం ఎంత ప్రమాదకరమో..తన రచనల ద్వారా వివరించారని చెప్పారు. దేశంలో కొద్దిమంది చేతుల్లోకి సంపద పోగవుతుందని.. పేదలు, సంపన్నుల దేశంగా భారతదేశం విడిపోయిందని స్పష్టం చేసినట్లు వివరించారు. యూపీఏ1, ఎన్‌డీఏలు ఏకపక్షంగా పాలన సాగిస్తున్న క్రమంలో పార్లమెంట్‌లో ప్రజా వ్యతిరేక బిల్లులను రద్దు చేయించడంతో పాటు.. వాయిదా వేయించడంలో ఏచూరి కీలకంగా వ్యవహరించారని చెప్పారు. కమ్యూనిస్టు - మిగతా3లో

# ప్రజాపాలన దినోత్సవం వేడుకల నిర్వహణకు కట్టుదిట్టమైన ఏర్పాట్లు

జిల్లా కలెక్టర్ ముజమ్మిల్ ఖాన్

గ్యారంటీ పథకాల అమలుపై స్టాల్స్ ఏర్పాటు చేయాలి

వరదల సమయంలో ప్రభుత్వ అధికారులు, సిబ్బంది కనబరిచిన పనితీరు ప్రశంసనీయం

ప్రజాపాలన దినోత్సవం నిర్వహణపై సంబంధిత అధికారులతో సమీక్షించిన జిల్లా కలెక్టర్

సెప్టెంబర్ 17న తెలంగాణ ప్రజాపాలన దినోత్సవం వేడుకలను ఘనంగా, పండుగ వాతావరణంలో నిర్వహించేందుకు అధికారులు కట్టుదిట్టమైన ఏర్పాట్లు చేయాలని జిల్లా కలెక్టర్ ముజమ్మిల్ ఖాన్ అన్నారు. శుక్రవారం కలెక్టరేట్ లోని సమావేశ మందిరంలో ప్రజాపాలన దినోత్సవం నిర్వహణపై జిల్లా కలెక్టర్ ముజమ్మిల్ ఖాన్, ఖమ్మం పోలీస్ కమీషనర్ సునీల్ దత్, స్థానిక సంస్థల అదనపు కలెక్టర్ డా. పి. శ్రీజ, అదనపు కలెక్టర్ డి. మధుసూదన్ నాయక్ లతో కలిసి సమావేశం నిర్వహించారు.



# కార్మికులకు జీవో ప్రకారం వేతనాలు చెల్లించాలి

### హమాలి వర్కర్స్ రాష్ట్ర ప్రధాన కార్యదర్శి శ్రీనివాసరావు



కల్లూరు సెప్టెంబర్ 13(ప్రజా జ్యోతి): పెరుగుతున్న నిత్యవసర ధరలకు అనుగుణంగా సివిల్ సప్లై లో పనిచేస్తున్న హమాలీ కార్మికులకు జీవో ప్రకారం వేతనాలు చెల్లించాలని ప్రగతిశీల హమాలి,మిల్ వర్కర్స్ ఫెడరేషన్ రాష్ట్ర ప్రధాన కార్యదర్శి డి.శ్రీనివాసరావు అన్నారు.ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ ఎగమతులు దిగుమతులకు క్వింటాకు 35 రూపాయలు ఇవ్వాలని ఈఎస్ఐ పిఎఫ్ సౌకర్యం కల్పించాలన్నారు.శుక్రవారం సివిల్ సప్లై గోదాం వద్ద జరిగిన ప్రచార కార్యక్రమంలో వారు పాల్గొని మాట్లాడుతూ ఎన్ని ప్రభుత్వాలు మారినా హమాలీ కార్మికుల బతుకులు మారడం లేదనీ ఆవేదన వ్యక్తంచేశారు.

సివిల్ సప్లై లో పనిచేస్తున్న హమాలి కార్మికుల వేతన ఒప్పందం 2024 జనవరి నెలలో ముగిసిందని అప్పటినుంచి ఇప్పటివరకు వేతన ఒప్పందాల గురించి అధికారులు స్పందించడం లేదని వారు ఆరోపించారు.తెలంగాణ రాష్ట్రం ఏర్పడిన కొన్ని సంవత్సరాల నుండి ఇన్సూరెన్స్ పిఎఫ్ ప్రభుత్వాలు చెల్లించడం లేదనిఅన్నారు.సివిల్ సప్లై అధికారులతో జరగబోయే చర్చలలో హమాలీ కార్మికులకు, కనీస వేతన చట్టం అమలు చేయాలన్నారు.కార్మికులకు అవసరమైనచోట విశ్రాంతి గదులు ఏర్పాటు చేయాలని కోరారు.సివిల్ సప్లై పాయింట్లలో కార్మికులు ఎదుర్కొంటున్న సమస్యలు,వారి డిమాండ్లను చర్చించి తగిన న్యాయం చేయాలని కోరుతున్నారు.ఈ కార్యక్రమంలో ప్రగతిశీల హమాలి అండ్ మిల్లు వర్కర్స్ ఫెడరేషన్ ఖమ్మం జిల్లా అధ్యక్షులు కే పుల్లారావు,హమాలి వర్కర్స్ ఫెడరేషన్ రాష్ట్ర కార్యవర్గ సభ్యులు నల్లగట్ల సీతారాములు, ముత్తయ్య ఆనంద్ రావు వెంకటేష్, కృష్ణ చంద్రావు పున్నయ్య ఉపేందర్ మాధవరావు తదితరులు పాల్గొన్నారు.

# పంచాయతీ విధులను సమర్థవంతంగా నిర్వహించాలి

- స్థానిక సంస్థల అదనపు కలెక్టర్ డా. పి. శ్రీజ

-వరద ప్రభావిత గ్రామాల్లో పారిశుధ్య నిర్వహణపై ప్రత్యేక శ్రద్ధ వహించాలి

-సీసీ చార్జీలు, పన్నుల వసూలు అంశాలపై రివ్యూ నిర్వహణ

-పంచాయతీ విధులపై సంబంధిత అధికారులతో సమీక్ష నిర్వహించిన అదనపు కలెక్టర్





ఖమ్మం ప్రతినిధి, సెప్టెంబరు-13, ప్రజా జ్యోతి: పం చాయతీ విధులను అధికారులు సమ ర్థవంతంగా నిర్వ హించాలని స్థానిక సంస్థల అదనపు కలెక్టర్ డా. పి. శ్రీ జ అన్నారు.శుక్రవా రం కలెక్టరేట్ లోని సమావేశ మం ది రంలో స్థానిక సంస్థల అదనపు కలెక్టర్ డా. పి. శ్రీజ ఎంపీడీవోలు, మునిసిపల్ కమిషనర్లు, మండల పంచాయతీ అధికారులతో పంచాయతీ విధుల నిర్వహణపై సమీక్షా సమావేశం నిర్వహించారు.ఈ సందర్భంగా స్థానిక సంస్థల అదనపు కలెక్టర్ డా. పి. శ్రీజ మాట్లాడుతూ గ్రామ పంచాయతీల వారీగా ఓటరు జాబితా రూపకల్పనపై వచ్చిన అభ్యంత॔రాలను రిజిస్టర్ లో నమోదు చేయాలని సూచించారు. జిల్లాలోని పంచా యతీ కార్యదర్శుల బదిలీ, రిలీవింగ్ ప్రక్రియ త్వరగా పూర్తిచేసుకుని, ప్రతి గ్రామంలో నూతన పంచాయతీ కార్యదర్శి విధులలో చేరి పోవాలని అదనపు కలెక్టర్ పేర్కొన్నారు. జిల్లాలోని మున్సిపాలిటీలు, గ్రామ పంచాయతీలలో వినాయక నిమజ్జనానికి కట్టుదిట్టమైన ఏర్పాట్లు చేయాలని అదనపు కలెక్టర్ తెలిపారు.సెప్టెంబర్ 17న నిర్వహించే ప్రజాపాలన దినోత్సవం సందర్భంగా ప్రతి గ్రామ పంచాయతీ కార్యాలయ ఆవరణలో జాతీయ పతాకావిష్కరణ నిర్వహించాలని అదనపు కలెక్టర్ తెలిపారు. జిల్లాలో ఉన్న మున్సిపాలిటీలు, మండలాల పరిధిలో పారిశుద్ధ్య నిర్వహణ, పచ్చదనం పెంపుదలకు అధికారులు సమన్వయంతో పని చేయాలని అదనపు కలెక్టర్ అన్నారు. వరద ప్రభావిత గ్రామాలలో పారిశుధ్య నిర్వహణ పట్ల ప్రత్యేక శ్రద్ధ వహించాలని, పిచ్చి మొక్కలను పూర్తి స్థాయిలో తొలగించాలని, నీరు నిల్వ ఉండకుండా చర్యలు తీసుకోవాలని, త్రాగునీటి సరఫరా నాణ్యతను పరిశీలించాలని, దోమలు రాకుండా ఎప్పటికప్పుడు ఫాగింగ్ చేపట్టాలని, పారిశుద్ధ్య నిర్వహణ పట్ల మండల పంచాయతీ అధికారులు ప్రత్యేక శ్రద్ధ వహించి పర్యవేక్షించాలని అదనపు కలెక్టర్ ఆదేశించారు. గ్రామ పంచాయతీలలో పనిచేసే మల్టీపర్పస్ వర్కర్ల వేతనాలు సకాలంలో అందేలా ఎప్పటికప్పుడు ఫాలోఅప్ చేయాలని అదనపు కలెక్టర్ తెలిపారు. సీసీ చార్జీలు, ఇంటి పన్ను, ప్రాపర్టీ టాక్స్ మొదలగు పనుల వసూళ్లు, ట్రాక్టర్ ఈఎంఐ చెల్లింపులు మొదలగు అంశాలను మండల స్థాయిలో ప్రత్యేకంగా సమీక్షించుకోవాలని ఆమె తెలిపారు. గ్రామ పంచాయతీలలో లేఔట్, భవన నిర్మాణ అనుమతులు నిబంధనల ప్రకారం జారీ చేసేలా చూడాలని, గ్రామాలలో నిర్మించిన స్మశాన వాటిక, సేగ్రిగేషన్ షెడ్ వినియోగించేలా చూడాలని అదనపు కలెక్టర్ తెలిపారు. ఈ సమావేశంలో డిప్యూటీ సి.ఈ.ఓ. బి. నాగలక్ష్మి, జిల్లా పంచాయతీ అధికారి ఆశా లత, జిల్లా పౌరసరఫరాల అధికారి చందన్ కుమార్, డి.ఎల్.పి.ఓ. రాంబాబు, ఎంపీడీవోలు, మునిసిపల్ కమిషనర్లు, మండల పంచాయతీ అధికారులు, తదితరులు పాల్గొన్నారు.

## వంతెన కోసం మంత్రి పొంగులేటికి వినతి



పెనుబల్లి, సెప్టెంబర్ 13, (ప్రజాజ్యోతి): పెనుబల్లి గ్రామానికి వంతెన మంజూరు చేయాలనీ మంత్రి పొంగులేటి శ్రీనివాస రెడ్డి కి కాంగ్రెస్ నాయకులు వినతి పత్రం అందచేశారు. పెనుబల్లి మండలం గంగాదేవిపాడు గ్రామం నుండి పెనుబల్లి మండల కేంద్రానికి రావడానికి వచ్చే రహదారి వర్షాలు పడితే రాకపోకలకు అంతరాయం ఏర్పడుతుందని రెండు దశబ్దలకు పైగా ఈ రహదారి లో ఉన్న పెద్ద వాగు పై ఉన్న లో లెవెల్ వంతెన గట్టిగా వర్షం పడితేనే మండల కేంద్రానికి గంగాదేవిపాడు గ్రామం తో రాకపోకలు ఉండవు, ఈ రహదారి నుండి తాళ్లపెంట బ్రాహ్మళ్ళ కుంట, కర్రలపాడు గ్రామాల ప్రజలు ప్రయాణిస్తుంటారు కావున వర్షా ఓల వల్ల ప్రయాణం చేయాలంటే భయపడుతున్నారని పెద్ద వాగు వద్ద వంతెన మంజూరు చేయాలనీ లంబాడా హక్కుల పోరాట సమితి రాష్ట్ర నాయకులు మాలోత్ రాధాకృష్ణ గిరిజన సంఘాల నాయకులు హైదరాబాద్ లోని మంత్రి పొంగులేటి శ్రీనివాస రెడ్డి కార్యాలయం లో ఆయనను కలిసి వినతి పత్రం అందచేశారు.

# 16 న మద్యం దుకాణాలు, బార్ & రెస్టారెంట్లు బంద్

### పోలీస్ కమిషనర్ సునీల్ దత్



ఖమ్మం క్రైమ్, సెప్టెంబర్ 13, ప్రజా జ్యోతి: ఈ నెల 16 న గణేష్ విగ్రహాల శోభయాత్ర, నిమజ్జన కార్యక్రమం వున్న నేపథ్యంలో ఖమ్మం కమిషనరేట్ పరిధిలో సెప్టెంబర్ 16 (సోమవారం) మద్యం విక్రయాలను నిలిపివేయాలని ఖమ్మం పోలీస్ కమిషనర్ సునీల్ దత్ ఒక ప్రకటనలో తెలిపారు. ఈ నెల 16 ఉదయం 6:00 గంటల నుండి 17వ తేదీ ఉదయం 6:00 గంటల వరకు కమిషనరేట్ వ్యాప్తంగా వైన్ షాపులు (మద్యం దుకాణాలు) మద్యం సరఫరా చేసే బార్ & రెస్టారెంట్లు, క్లబ్‌లు, హోటళ్ళు మూసివేయాలని పోలీస్ కమిషనర్ ఆదేశించారు. గణేష్ విగ్రహాల నిమజ్జనాన్ని పురస్కరించుకొని ఎలాంటి అవాంఛనీయ ఘటనలు చోటు చేసుకుండా ప్రశాంత వాతావరణంలో నిమజ్జన కార్యక్రమం నిర్వహించేందుకు సెప్టెంబర్ 16 న మద్యం దుకాణాలు బంద్ చేస్తున్నట్లు ఆయన తెలిపారు. నిబంధనలు అతిక్రమించి ఎవరైనా మద్యం దుకాణాలు ఓపెన్ చేస్తే చట్టపరమైన కఠిన చర్యలు తీసుకుంటామన్నారు. నిబంధనలు పాటిస్తూ శాంతియుతంగా గణేష్ నిమజ్జనం కార్యక్రమం జరిగేలా సహకరించాలని పోలీస్ కమిషనర్ తెలిపారు.

# నేడు విద్యుత్ సరఫరాకు అంతరాయం.

సత్తుపల్లి సెప్టెంబర్13 ప్రజా జ్యోతి.:నేడు విద్యుత్ సరఫరాకు అంతరాయం కలుగుతుందని పట్టణ ఏ .ఈ శరత్ శుక్రవారం తెలిపారు. ఉదయం 9 :00గంటల నుండి 11:00 గంటల వరకు 33/11 కె వి సబ్ స్టేషన్ సిద్దారం రోడ్డు ఫీడర్, బత్తుల చలమయ్య రోడ్, రాజ బాపయ్య రోడ్, వీ టి ఆర్ రోడ్, తుమ్మూరి రామారావు రోడ్, శ్రీనివాస టాకీస్ రోడ్, పాలవాడ ట్రీ కటింగ్ సప్లై కి అంతరాయం కలుగుతుందని వినియోగదారులు సహకరించగలరని ఆయన కోరారు.

# ప్రజాపాలన దినోత్సవం వేడుకల నిర్వహణకు కట్టుదిట్టమైన ఏర్పాట్లు

**జిల్లా కలెక్టర్ ముజమ్మిల్ ఖాన్**

**గ్యారంటీ పథకాల అమలుపై స్టాల్స్ ఏర్పాటు చేయాలి**

**వరదల సమయంలో ప్రభుత్వ అధికారులు, సిబ్బంది కనబరిచిన పనితీరు ప్రశంసనీయం**

**ప్రజాపాలన దినోత్సవం నిర్వహణపై సంబంధిత అధికారులతో సమీక్షించిన జిల్లా కలెక్టర్**





ఖమ్మం ప్రతినిధి, సెప్టెంబరు-13, ప్రజా జ్యోతి : సెప్టెంబర్ 17న తెలంగాణ ప్రజాపాలన దినోత్సవం వేడుకలను ఘనంగా, పండుగ వాతావరణంలో నిర్వహించేందుకు అధికారులు కట్టుదిట్టమైన ఏర్పాట్లు చేయాలని జిల్లా కలెక్టర్ ముజమ్మిల్ ఖాన్ అన్నారు. శుక్రవారం కలెక్టరేట్ లోని సమావేశ మందిరంలో ప్రజాపాలన దినోత్సవం నిర్వహణపై జిల్లా కలెక్టర్ ముజమ్మిల్ ఖాన్, ఖమ్మం పోలీస్ కమీషనర్ సునీల్ దత్, స్థానిక సంస్థల అదనపు కలెక్టర్ డా. పి. శ్రీజ, అదనపు కలెక్టర్ డి. మధుసూదన్ నాయక్ లతో కలిసి సమావేశం నిర్వహించారు. ఈ సందర్భంగా జిల్లా కలెక్టర్ ముజమ్మిల్ ఖాన్ మాట్లాడుతూ సెప్టెంబర్ 17న ఉదయం 10 గంటలకు ఖమ్మం పరేడ్ గ్రౌండ్ లో తెలంగాణ ప్రజాపాలన దినోత్సవం వేడుకలు జరుగుతాయని, రాష్ట్ర ఉప ముఖ్యమంత్రి భట్టి విక్రమార్క మల్లు ముఖ్య అతిథిగా విచ్చేసి, జాతీయ పతాకాన్ని ఆవిష్కరిస్తారని తెలిపారు.తెలంగాణ ప్రజాపాలన దినోత్సవ వేడుకల నిర్వహణకు అవసరమైన ఏర్పాట్లను అధికారులు సమన్వయంతో పూర్తి చేయాలని, సోమవారం మధ్యాహ్నం నాటికీ ఏర్పాట్లు పూర్తిచేసి సన్నద్ధం కావాలని కలెక్టర్ అధికారులకు సూచించారు. సెప్టెంబర్ 17న ఉదయం ముఖ్య అతిథి గౌరవ వందనం స్వీకరించి, జాతీయ పతాకావిష్కరణ చేసి, తమ సందేశాన్ని అందజేస్తారని, అనంతరం స్టాల్స్ సందర్శన ఉంటుందని కలెక్టర్ తెలిపారు. అభయ హస్తం గ్యారెంటీ పథకాల అమలుకు సంబంధించి స్టాల్స్ ఏర్పాటు చేయాలని, దీనికి సంబంధించిన ఏర్పాట్లను అధికారులు పూర్తిచేయాలని కలెక్టర్ తెలిపారు. పరేడ్ గ్రౌండ్ లో నిర్వహించే తెలంగాణ ప్రజా పాలన దినోత్సవానికి జిల్లా అధికారులంతా తప్పనిసరిగా హాజరుకావాలని, అదేవిధంగా ప్రతి జిల్లా అధికారి కార్యాలయం, గ్రామ పంచాయతీ, మున్సిపల్ కార్యాలయాల్లో ప్రజాపాలన దినోత్సవం పురస్కరించుకొని జాతీయ పతాకావిష్కరణ నిర్వహించాలని కలెక్టర్ ఆదేశించారు. జిల్లా అధికారులు, సిబ్బంది సేవలు ప్రశంసనీయంఎన్నడూ లేని విధంగా జిల్లాలో భారీ స్థాయిలో వరదలు వచ్చినప్పటికీ ఖమ్మం జిల్లా అధికారులు, సిబ్బంది ప్రజలకు సేవలు అందించడంలో చేసిన కృషి ప్రశంసనీయమని జిల్లా కలెక్టర్ ప్రత్యేకంగా అభినందించారు. అతి భారీ వరదలు వచ్చిన నేపథ్యంలో మన జిల్లా అధికారులు, సిబ్బంది మోకాలు లోతు నీటిలో సైతం ప్రజలకు సేవలు అందించారని, ప్రజలు కోపంతో ఉన్నప్పటికీ వరద సహాయక చర్యల్లో విసుగు చెందకుండా పాల్గొని, మళ్లీ సాధారణ జనజీవనం వచ్చే విధంగా చర్యలు తీసుకున్నారని కలెక్టర్ కొనియాడారు. సెప్టెంబర్ 1 నుంచి సెప్టెంబర్ 5 వరకు జిల్లా అధికారులు, సిబ్బంది చేసిన కృషి చాలా అభినందనీయమని, ఇదే స్ఫూర్తితో భవిష్యత్తులోనూ పనిచేయాలని కలెక్టర్ పేర్కొన్నారు. వరదలతో మూడు అడుగుల లోతు బురద ఉన్న కాలనీలను, వీధులను, ఇండ్లను పూర్తిస్థాయిలో శుభ్రం చేయడంలో మన సిబ్బంది సఫలీకృతమయ్యారని, వరద వల్ల నష్టపోయిన వారిని గుర్తించి వారికి అవసరమైన సహాయ, సహకారాలు వీలైనంత మేర అందించామని కలెక్టర్ తెలిపారు. ఆపద కాలంలో ప్రజలకు విలువైన సేవలు అందించారు.ఆపద కాలంలో ప్రజలకు ఖమ్మం జిల్లా సిబ్బంది విలువైన సేవలు అందించారని ఖమ్మం పోలీస్ కమిషనర్ సునీల్ దత్ తెలిపారు.పారిశుధ్య సిబ్బంది, అంగన్వాడీ కార్యకర్తల అధికారుల, హోం గార్డ్ స్థాయి నుండి అధికారి స్థాయి వరకు, ప్రతి ఒక్క అధికారి, సిబ్బంది అందరూ చిత్తశుద్ధితో పని చేసారని, మానవతా దృక్పథంతో అధికారులు పనిచేశారని, వరదల వంటి విపత్కర సమయంలో కలసికట్టుగా పనిచేసి విలువైన సేవలు అందించారని అన్నారు. ఈ సమావేశంలో జిల్లా అటవీ అధికారి సిద్ధార్థ విక్రం సింగ్, ట్రైనీ కలెక్టర్ మృణాల్ శ్రేష్ట, డిఆర్వో ఎం. రాజేశ్వరి, వివిధ శాఖల జిల్లా అధికారులు, ఆర్డీవోలు, మునిసిపల్ కమిషనర్లు, అధికారులు, తదితరులు పాల్గొన్నారు.

# అర్హత ఉన్న ప్రతిఒక్కరికి ఓటు హక్కు కల్పించాలి





**ఓటర్ల సర్వే లో వేగం పెంచాలి..**

**అదనపు కలెక్టర్ డి. మధుసూదన్ నాయక్**

ఖమ్మం, సెప్టెంబర్ 13, ప్రజా జ్యోతి: 2025 జనవరి 1 నాటికి 18 సంవత్సరాలు నిండిన వారందరికీ ఓటుహక్కు కల్పించేలా చర్యలు చేపట్టాలని అదనపు కలెక్టర్ డి. మధుసూదన్ నాయక్ అన్నారు. శుక్రవారం అదనపు కలెక్టర్ ఖమ్మం రూరల్ మండలం రెడ్డిపల్లి లో ఓటర్ల సర్వే ను క్షేత్ర స్థాయిలో తనిఖీ చేశారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ, త్వరలో జరిగే గ్రామ పంచాయతీ ఎన్నికల నేపథ్యంలో ఓటరు జాబితా రూపకల్పన కు రాష్ట్ర ఎన్నికల సంఘం ఆదేశాలు ఇచ్చిందన్నారు. కొత్తగా ఓటుహక్కు కల్పన, ఓటరు జాబితాలో తప్పుల సవరణ, చిరునామా మార్పులు, తొలగింపులకు బూత్ లెవల్ అధికారులు దరఖాస్తులు స్వీకరిస్తారన్నారు. ఇంటింటి సర్వే చేపట్టి దరఖాస్తుల స్వీకరణ చేస్తున్నట్లు, ఇట్టి సర్వేలో వేగం పెంచి, త్వరితగతిన పూర్తి చేయాలన్నారు. ఈ సందర్భంగా ఖమ్మం రూరల్ డిటి రవీందర్, బిఎల్ఓ లు తదితరులు ఉన్నారు.

# దివ్యాంగునికి చేయూతగా... ఎంఎల్ఏ మట్టా.



**దివ్యాంగునికి ట్రై సైకిల్ అందజేసిన ఎమ్మెల్యే.**

సత్తుపల్లి సెప్టెంబర్13 ప్రజా జ్యోతి.: దివ్యాంగునికి చేయూతగా సత్తుపల్లి శాసన సభ్యురాలు డాక్టర్ మట్టా రాగమయి దయానంద్ నిలిచారు. శుక్రవారం తల్లాడ మండలం, పాత పినపాక గ్రామానికి చెందిన, కొత్తపల్లి కాసులు దివ్యాంగులు అవటంతో నడవడానికి ఇబ్బందిగా ఉండటంతో, ఆమె దృష్టికి తీసుకురాగా ఆశ స్వచ్ఛంద సంస్థ తరపున ఆయనకు ట్రై సైకిల్ ను ,ఎమ్మెల్యే క్యాంపు కార్యాలయంలో అందజేశారు. ఈ సందర్భంగా ఆమె మాట్లాడుతూ దివ్యాంగులకు సహాయం చేయడం ఎంతో ఆనందంగా ఉందని, ఎన్నో సంవత్సరాల నుండి ఆషా స్వచ్ఛంద సంస్థ తరఫున ఎన్నో కార్యక్రమాలు చేశామని, ముందు ముందు కూడా ఇంకా మేము మంచి సేవా కార్యక్రమాలు చేస్తామన్నారు. ఈ కార్యక్రమంలో వ్యవసాయ మార్కెట్ చైర్మన్ దోమ ఆనంద్ బాబు, గాదె చెన్నారావు, గొర్ల మారి రామ్మోహన్ రెడ్డి, మట్టా చెన్నారావు, మానుకోట ప్రసాద్, రఫీ, కమల్ పాషా, వంగరి రాకేష్, యూనిస్,గణేష్, మణి, కొప్పుల నరేందర్ రెడ్డి,కాంగ్రెస్ నాయకులు, కార్యకర్తలు ఉన్నారు

# వరద బాధితులకు లక్ష రూపాయల సహాయం

ఖమ్మం, సెప్టెంబర్ 13, ప్రజాజ్యోతి:మున్నేరు వరద భాదితుల సహాయార్ధం జిల్లా కలెక్టర్ పిలుపుమేరకు నా ఖమ్మం కోసం - నేను.. సేవా కార్యక్రమంలో భాగంగా ఖమ్మం జిల్లా రేషన్ డీలర్స్ సంక్షేమ సంఘం ఆధ్వర్యంలో లక్ష రూపాయిల చెక్కును కలెక్టరేట్ నందు జిల్లా కలెక్టర్ ముజమ్మిల్ ఖాన్ గారికి విరాళంగా అందజేశారు. ఈ కార్యక్రమంలో పోలీస్ కమీషనర్ సునీల్ దత్, జూయింట్ కలెక్టర్ మధుసూదన్ నాయక్, ఖమ్మం జిల్లా రేషన్ డీలర్స్ అధ్యక్షుడు బాణోత్ వెంకన్న, ప్రధాన కార్యదర్శి షేక్ జానిమియా, వర్కింగ్ ప్రెసిడెంట్ దొండ దుర్గయ్య, వెంకటరెడ్డి, బిందుమాధవి, ఇబ్రహీం తదితరులు ఉన్నారు.



# ప్రశాంత వాతావరణంలో గణేష్ నిమజ్జనం నిర్వహించాలి

**- జిల్లా కలెక్టర్ ముజమ్మిల్ ఖాన్**

**వినాయక నిమజ్జనానికి కట్టుదిట్టమైన ఏర్పాట్లు**

**విగ్రహాల రూట్ మ్యాప్ ముందస్తుగానే నిర్దేశించుకోవాలి**

**వినాయక నిమజ్జనం అంశంపై జిల్లా అధికారులతో సమీక్షించిన జిల్లా కలెక్టర్**




ఖమ్మం ప్రతినిధి, సెప్టెంబరు 13, ప్రజా జ్యోతి: ప్రశాంత వాతావరణంలో గణేష్ నిమజ్జనం నిర్వహించడానికి సంబంధిత శాఖల అధికారులు చర్యలు తీసుకోవాలని జిల్లా కలెక్టర్ ముజమ్మిల్ ఖాన్ అన్నారు. శుక్రవారం కలెక్టరేట్ లోని సమావేశ మందిరంలో వినాయక నిమజ్జన ఏర్పాట్లపై జిల్లా కలెక్టర్ ముజమ్మిల్ ఖాన్, ఖమ్మం పోలీస్ కమీషనర్ సునీల్ దత్, స్థానిక సంస్థల అదనపు కలెక్టర్ డా. పి. శ్రీజ, అదనపు కలెక్టర్ డి. మధుసూదన్ నాయక్ లతో కలిసి సంబంధిత అధికారులతో సమావేశం నిర్వహించారు. ఈ సందర్భంగా జిల్లా కలెక్టర్ ముజమ్మిల్ ఖాన్ మాట్లాడుతూ ఖమ్మం జిల్లాలో సెప్టెంబర్ 16న సోమవారం వినాయక నిమజ్జన కార్యక్రమం అధికంగా జరుగుతుందని, మంగళవారం కూడా విగ్రహాల నిమజ్జనం కొనసాగుతుందని, ఇందుకోసం అధికారులు ప్రణాళికాబద్ధంగా చర్యలు తీసుకొని సిద్ధం కావాలని తెలిపారు. వినాయక నిమజ్జనానికి సంబంధించి ఖమ్మం నగరం, వైరా, సత్తుపల్లి, మధిర మున్సిపాలిటీలలో అవసరమైన ఏర్పాట్లు కట్టుదిట్టంగా పూర్తి చేయాలని, ఉత్సవ కమిటీ సభ్యులతో, ఊరు పెద్దలతో ముందస్తుగానే సమావేశాలు నిర్వహించి ప్రశాంతంగా వినాయక నిమజ్జనం నిర్వహించేందుకు ప్రతి ఒక్కరు తమ సహకారం అందించేలా చూడాలని కలెక్టర్ పేర్కొన్నారు. వినాయక నిమజ్జనం జరిగే ప్రాంతాన్ని అధికారులు ముందస్తుగానే పరిశీలించి అక్కడ అవసరమైన అన్ని జాగ్రత్తలు ఉన్నాయో, లేదో తనిఖీ చేయాలని కలెక్టర్ సూచించారు. గణేష్ విగ్రహం నిమజ్జనం అవసరమైన రూట్ మ్యాప్ సిద్ధం చేసుకోవాలని, నిమజ్జనం రూట్ లో అవసరమైన రోడ్డు మరమ్మత్తు పనులు వెంటనే చేపట్టి పూర్తి చేయాలని కలెక్టర్ అధికారులకు సూచించారు. వినాయక నిమజ్జనం సమయంలో సీరియల్ నెంబర్ గా రూట్ మ్యాప్ కేటాయించాలని, వినాయక ఊరేగింపు రూట్లలో ఎక్కడ విద్యుత్ తీగలు వేలాడుతూ ఉండవద్దని, విగ్రహం హైట్ ప్రకారం ఎక్కడ విద్యుత్తు తీగల వల్ల ఇబ్బంది కాకుండా ముందుగా చర్యలు తీసుకోవాలని కలెక్టర్ తెలిపారు. వినాయక నిమజ్జన స్థలాల వద్ద క్రేన్లు ఏర్పాటు చేయాలని అన్నారు. వినాయక నిమజ్జనానికి నిరంతరాయ విద్యుత్ సరఫరా చేయాలని, వినాయక నిమజ్జన సమయంలో విద్యుత్ తీగల సమస్య ఉత్పన్నం కాకుండా అవసరమైన చర్యలను తీసుకోవాలని కలెక్టర్ విద్యుత్ శాఖ అధికారులను ఆదేశించారు. నిమజ్జనం చేసే ప్రదేశాలలో అవసరం మేరకు బారికేడ్లు ఏర్పాటు చేయాలని, వైద్య శిభిరాలను, ఫస్ట్ ఎయిడ్ కిట్స్ తో వైద్య సిబ్బంది అందుబాటులో ఉండేలా జిల్లా వైద్యాధికారి చర్యలు తీసుకోవాలని కలెక్టర్ తెలిపారు. విగ్రహాల నిమజ్జనం సందర్భంగా అవసరమైన మేర క్రేన్లు అందుబాటులో పెట్టుకోవాలని, జిల్లాలో గణేష్ నిమజ్జనం జరిగే ప్రదేశాలలో గజ ఈతగాళ్లను సిద్ధం చేయాలని, గణేష్ నిమజ్జనానికి త్రాగు నీరు, విద్యుత్, పారిశుధ్యం, మెడికల్, లైటింగ్ వంటి సౌకర్యాలు వుండేలా చూడాలని అన్నారు. గణేష్ నవరాత్రులు ముగించి నిమజ్జనం చేసే సందర్భంలో అగ్నిమాపక శాఖ సిబ్బంది అప్రమత్తంగా ఉండాలని ప్రతి నిమజ్జన స్థలం వద్ద అందుబాటులో వుండాలని అన్నారు. గణేష్ నిమజ్జనానికి కట్టుదిట్టమైన ఏర్పాట్లు, భద్రత గణేష్ నిమజ్జనానికి కట్టు దిట్టమైన బందోబస్తు ఏర్పాట్లు చేస్తామని ఖమ్మం పోలీస్ కమిషనర్ సునీల్ దత్ అన్నారు. సెప్టెంబర్ 16న వెయ్యికి పైగా విగ్రహాలు, సెప్టెంబర్ 17న 800 నుండి 900 వరకు విగ్రహాలు నిమజ్జనం అయ్యే అవకాశం ఉందని, దీనికి వీలుగా ప్లాట్ ఫారం వద్ద అవసరమైన క్రేన్ లు అందుబాటులో ఉండేలా చూడాలని తెలిపారు. నిమజ్జన ప్రాంతాల వద్ద గజ ఈతగాళ్లతో పాటు పడవలను అందుబాటులో ఉంచాలని పోలీస్ కమీషనర్ పేర్కొన్నారు. ట్రాఫిక్ ప్రణాళిక ప్రకారం వినాయక విగ్రహాలు వచ్చే విధంగా సమన్వయ సమావేశాలు నిర్వహించాలని పోలీస్ కమీషనర్ తెలిపారు. వినాయక ఊరేగింపు లో ముఖ్యమైన ప్రాంతాలలో వాహన మెకానిక్ లు అందుబాటులో ఉండేలా చూసుకోవాలని పోలీస్ కమీషనర్ తెలిపారు. ఈ సమావేశంలో జిల్లా అటవీ అధికారి సిద్దార్థ విక్రం సింగ్, ట్రైనీ కలెక్టర్ మృణాల్ శ్రేష్ట, రెవెన్యూ అధికారి ఎం. రాజేశ్వరి, వివిధ శాఖల జిల్లా అధికారులు, రెవెన్యూ డివిజన్ అధికారులు, మున్సిపల్ కమిషనర్లు, అధికారులు తదితరులు పాల్గొన్నారు.

---

# ఖమ్మం నగరం లో యూత్ కాంగ్రెస్ కార్యకర్తల నిరసన ర్యాలీ





**డిప్యూటీ సీఎం భట్టి విక్రమార్క సతీమణి మల్లు నందిని వాహనాన్నీ అడ్డుకున్న యూత్ కాంగ్రెస్ కార్యకర్తలు**

**వెజెళ్ల సాయి యూత్ కాంగ్రెస్ ఎన్నిక అనర్హుడు గా ప్రకటించాలని డిమాండ్**

**కాంగ్రెస్ ఆధారాలతో సహా ఎలక్షన్ కమిషనర్ కు ఫిర్యాదు కు చేసినా మరో ప్యానల్**

ఖమ్మం టౌన్, సెప్టెంబర్ 13, ప్రజా జ్యోతి: గత 30 రోజులుగా యూత్ కాంగ్రెస్ ఎన్నికల ప్రచారం జరుగుతున్న తరుణంలో వెజెళ్ళ సాయి ప్యానల్ పై ఓ హొటల్ దొంగ ఓట్ల వేయిస్తుందని ఆరోపిస్తూ మరో ప్యానల్ చెందిన యూత్ కాంగ్రెస్ నేతలు వైరా రోడ్ కోణార్క్ హొటల్ ఎదురుగా నిరసన చేపట్టారు. సెప్టెంబర్ 14 న చివరి ప్రచారానికి చివరి రోజు కావడంతో వైరా రోడ్ కోణార్క్ హొటల్ లో దొంగ ఓట్లు వేపిస్తున్నారని సమాచారం తో సాయి, మహేష్ ప్యానల్ వ్యతిరేక వర్గానికి చెందిన యూత్ కాంగ్రెస్ కార్యకర్తల హొటల్ ఎదుట నిరసన చేపట్టారు. యూత్ ఓటర్లును ప్రలోభాలు పెడుతూ ఆంధ్ర నుండి వచ్చిన కొద్దీ మంది నేతలు లోకల్ నాయకులతో కలిసి గెలిపే లక్ష్యంగా యూత్ నీ డబ్బు, మధ్యం తో ప్రలోభాలు చేస్తున్నారనీ ఆరోపించారు. వెజెల్లా సాయి అనే వ్యక్తీ... రాహుల్ గాంధీ ఇచ్చిన డైరెక్షన్ కు విరుద్ధంగా ఎన్నికల ప్రచారం చేయడం పై ఆగ్రహం వ్యక్తం చేశారు. కాంగ్రెస్ లో యూత్ నాయకులను పెంచాలని జరుగుతున్నా అంతర్గత ఎన్నికలో విద్యార్థుల అడ్రస్ లు తెప్పించి దొంగా ఓట్లు వేపిస్తూ డబ్బుతో గెలవాలనీ చూడడం అప్రజాస్వామిక చర్య అన్నారు. వెజల్ల సాయి, మహేష్ ప్యానల్ ను తక్షణమే అనర్హత వేటు చేయాలనీ డిమాండ్ చేశారు. ఆందోళన చేపట్టిన యూత్ కాంగ్రెస్ పక్కనుండి ఓ ప్రయివేట్ కార్యక్రమానికి వెళు తున్న డిప్యూటీ సీఎం భట్టి విక్రమార్క సతీమణి మల్లు నందిని వాహనాన్ని అడ్డుకున్నారు. వేజెల్లా సాయి ప్యానల్ నకిలీ ఓట్లు వేపిస్తున్నారనీ ఆమె దృష్టి కి తీసుకెళ్ళారు హొటల్ లో ఉన్న సి సి రికార్డ్ లు , వివిధ కళాశాలకు వెళ్లి ఓట్లు వేపించిన ఆధారాలతో సహా కాంగ్రెస్ ఎలక్షన్ కమిషనర్ ఫిర్యాదు చేస్తామని వారు అన్నారు. ఈ కార్యక్రమంలో యూత్ కాంగ్రెస్ నాయకులు మహమ్మద్ నవాజ్, సయ్యద్ ఆసిఫ్ అలీ, సురేష్, సమీర్, రాజేష్ తదితరులు పాల్గొన్నారు

---

# ఎమ్మెల్యే రాగమయికి బియ్యాన్ని అందించిన గణేశుల రవి..



తల్లాడ, సెప్టెంబర్ 13 (ప్రజా జ్యోతి న్యూస్): సత్తుపల్లి శాసనసభ్యురాలు డాక్టర్ మట్టా రాగమయి దయానంద్ కు కాంగ్రెస్ పార్టీ నాయకులు గణేషుల రవి బియ్యాన్ని అందించారు. ఖమ్మం వరద బాధితులకు నూతనకల్ గ్రామంలో రైతులు, యువకులు బియ్యాన్ని సేకరించారు. శుక్రవారం 10 క్వింటాళ్ల బియ్యాన్ని ఎమ్మెల్యే రాగమయికి అందించారు. ఈ సందర్భంగా ఎమ్మెల్యే వారిని అభినందించి, ఎవరైనా విరాళాలు ఉంటే ఇవ్వాలని తెలిపారు. ఈ కార్యక్రమంలో ఆ గ్రామస్తులు పాల్గొన్నారు.

# వరదనష్టం పరిహారం పెంచండి దెబ్బతిన్నవ్యవసాయ భూములను పరిశీలించండి.



## కలెక్టర్ కుసి.పి.ఐ వినతి


ఖమ్మం, సెప్టెంబర్13, ప్రజా జ్యోతి : భారీవర్షాల కాలంగా సంభవించిన వరదలల్లో నష్టపోయిన బాధితులకు పరిహారం పెంపుదలచేయాలని తెలంగాణ రాష్ట్ర రైతు సంఘం రాష్ట్ర అధ్యక్షులు బాగం హేమంతరావు కోరారు. పరిహారం పెంపుదల చేయాలని దెబ్బతిన్న వ్యవసాయభూములకు పరిహారం ఇప్పించాలని కోరుతూ జిల్లా జాయింట్ కలెక్టర్ మధుసూధన్ నాయక్ కు శుక్రవారం వినతి పత్రం సమర్పించారు. ఈ సందర్భంగా హేమంతరావు మాట్లాడుతూ నష్టం అంచనా లోపభూయిష్టంగా ఉన్నదని అశాస్త్రీయ పద్ధతులలో నష్టాన్ని అంచనా వేశారన్నారు. నష్టానికి కనుగుణంగా పరిహారం అందటం లేదని వరదల కారణాంగా ముంపుకుగురైన ప్రతి ఇంటికి రూ. 25 వేలు ఇవ్వడంతో పాటు, పూర్తిగా దెబ్బతిన్న ఇండ్లకు సంబంధించి తక్షణం ఇందిరమ్మ ఇళ్ళుకేటాయించాలని ఆయన కోరారు. ముంపు ప్రాంతాలలో శాశ్వత నివారణా చర్యలు చేపట్టాలని రైతు సంఘం డిమాండ్ చేస్తుందన్నారు. ఆకేరు, మున్నేరు, కట్టలేరు, వైరా నది పరివాహక ప్రాంతాలలో వ్యవసాయ భూములు సాగుకు పనికిరాకుండా పోయాయని ఆభూములను పరిశీలించి సాగుకు పనికి రాకుండా పోయిన భూములకు ఎకరాకు రూ. 2 లక్షలు పరిహారం ఇప్పించాలని, ఉచితంగా ఎరువులు, విత్తనాలు అందించాలని రైతు సంఘం డిమాండ్ చేస్తుందన్నారు. వినతి పత్రం అందించిన వారిలో సి.పి.ఐ జిల్లా కార్యదర్శి పోటు ప్రసాద్, జిల్లా కార్యవర్గసభ్యులు జమ్ముల జితేందర్ రెడ్డి. తాటి వెంకటేశ్వరరావు, అజ్మీర రామ్మూర్తి, పగడల మల్లేష్ తదితరులున్నారు.

# దివ్యాంగునికి ట్రై సైకిల్ అందించిన ఎమ్మెల్యే..



తల్లాడ, సెప్టెం బర్ 13 (ప్రజా జ్యోతి న్యూస్): తల్లాడ మండలంలోని పాత పీనపాక గ్రామానికి చెందిన కొత్తపల్లి కాసులు అనే దివ్యంగునికి ఆశ స్వచ్ఛంద సేవ సంస్థ ఆధ్వర్యంలో సత్తుపల్లి శాసన సభ్యురాలు డాక్టర్ మట్టా రాగమయి దయానంద్ శుక్రవారం ట్రై సైకిల్ వితరణగా అందించారు. కాంగ్రెస్ పార్టీ జిల్లా నాయకులు, గ్రామ నివాసి గుర్రం శ్రీనివాసరావు విజ్ఞప్తితో స్పందించిన ఎమ్మెల్యే ఆయనకు ట్రై సైకిల్ అందించారు. ఈ సందర్భంగా ఎమ్మెల్యేకు ఆయన ప్రత్యేక కృతజ్ఞతలు తెలిపారు. ఈ కార్యక్రమంలో ఆయన వెంట కాంగ్రెస్ పార్టీ నాయకులు ఉన్నారు.

# యువత ఆధ్యాత్మిక కార్యక్రమంలో పాలుపంచుకోటం సంతోషం






## భగవంతునిఆశీస్సులు ప్రజలందరిపైఉండాలి

## కోర్ర రమేష్ నాయక్ ఆధ్వర్యంలో అన్నదాన కార్యక్రమం ప్రారంభించిన కూసుమంచి క్యాంప్ కార్యాలయం ఇంచార్జ్ శ్రీనివాస్ రెడ్డి

కూసుమంచి సెప్టెంబర్13 ప్రజా జ్యోతి: అన్ని దానాల కెల్లా అన్నదానం మహా దానమని కూసుమంచి క్యాంప్ కార్యాలయం ఇన్చార్జి శ్రీనివాస్ రెడ్డి అన్నారు.కూసుమంచి మండలం రాజుపేట గ్రామంలో శుక్రవారం వినాయకుడికి భక్తి శ్రద్ధలతో పూజలను అందిస్తున్న సందర్భంగా పూజలో కూసుమంచి క్యాంప్ కార్యాలయం ఇన్చార్జ్ శ్రీనివాస్ రెడ్డి,కూసుమంచి మాజీ ఎంపీటీసీ మాదాసుపేందర్ కాంగ్రెస్ పార్టీ నాయకులు కొర్ర రమేష్ నాయక్ కుటుంబ సమేతంగా గణనాథుడికి పూజలో పాల్గొని ఉరువడా అంత గ్రామంలో ప్రజలకు ఏ అడ్డంకులు ఏ వ్యాధులు ప్రబలకుండా సుఖ సంతోషాలతో ఉండాలని వెడుకున్నట్లు వారు తెలిపారు. ప్రజలు సుఖ సంతోషాలతో ఉండాలని పాడిపంటలు సమృద్ధిగా పండాలని కుల మత బేధం లేకుండా ప్రజలందరూ కలిసి మెలసి ఉండాలని ఆ గణనాథుని ఆశీస్సులు ఎల్లవేళలా ప్రజలకు ఉండాలని తెలిపారు. ప్రజలందరూ దైవ సన్మార్గంలో నడిచినట్లయితే శాంతి ముక్తి మార్గం లభిస్తుందని రమేష్ నాయక్ అన్నారు. గణేష్ మండపం వద్ద కొర్ర రమేష్ నాయక్ కుటుంబ సభ్యుల ఆధ్వర్యంలో ప్రత్యేక పూజలు నిర్వహించారు. అన్ని దానాలలో అన్నదానం గొప్పదని తెలిపారు. ఈ అన్నదాన కార్యక్రమానికి ముఖ్య అతిథులుగా కూసుమంచి క్యాంప్ కార్యాలయం ఇన్చార్జి శ్రీనివాస్ రెడ్డి, కాంగ్రెస్ పార్టీ మండల నాయకులు కూసుమంచి గ్రామ మాజీ ఎంపీటీసీ మాదాసు. ఉపేందర్, కంచర్ల. జీవన్ రెడ్డి, కొర్ర రమేష్ కలిసి అన్నదాన కార్యక్రమాన్ని ప్రారంభించారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ




యువత కూడా ఆధ్యాత్మిక కార్యక్రమంలో పాలుపంచుకోవడం సంతోషంగా ఉందన్నారు. కుల మతాలకతీతంగా వినాయక చవితి ఉత్సవాలు జరుపుకోవాలని పిలుపునిచ్చారు. వినాయక చవితి నవరాత్రులు ప్రతి ఒక్కరూ భక్తి శ్రద్ధలతో జరుపుకుంటూ లోక కళ్యాణార్థం క్షేమం కోసం పూజలు అన్నదనాల్లో నిర్వహించడం ఆనందంగా ఉందన్నారు. ఈ కార్యక్రమంలో రాజుపేట గ్రామ ప్రజలు యువకులు మహిళలు తదితరులు పాల్గొన్నారు.

# ప్రశాంతమైన వాతావరణంలో గణేష్ నిమజ్జనం జరుపుకోవాలి

## బిసర్కిల్ ఇన్స్పెక్టర్ సాగర్‌బి



చింతకాని సెప్టెంబర్ 13: గణేష్ నిమజ్జనోత్సవం ప్రశాంత వాతావరణంలో జరుపుకోవాలని సర్కిల్ ఇన్స్పెక్టర్ సాగర్ అన్నారు. మండల పరిధిలోని రామకృష్ణాపురం గ్రామంలో ఉత్సవ కమిటీతో ఆయన సమావేశం ఏర్పాటు చేసి పలు సూచనలు చేశారు. గణేష్ నిమజ్జన ఊరేగింపులలో భక్తులకు అసౌకర్యం కలగకుండా, మద్యం సేవించి మహిళల పట్ల అసభ్యకరంగా ప్రవర్తించరాదని, డీజే లకు లౌడ్ స్పీకర్లకు అనుమతి లేదని,రాజకీయ పార్టీల పాటలు అనుమతిం చబోమని ఆయన స్పష్టం చేశారు. రాజకీయాలకతీతంగా నిమజ్జనం ఉత్సాహ పూరిత, ప్రశాంతమైన వాతావరణంలో నిర్వహించుకోవాలని ఆయన సూచించారు. నిబంధనలకు విరుద్ధంగా ఎవరైనా నిమజ్జనోత్స వాలు నిర్వహిస్తే శాఖ పరంగా కఠిన చర్యలు తీసుకుంటామని ఆయన హెచ్చరించారు. ఈ కార్యక్రమంలో చింతకాని సబ్ ఇన్స్పెక్టర్ ఆఫ్ పోలీస్ షేక్ నాగుల్ మీరా, ఉత్సవ నిర్వాహకులు పోలీస్ సిబ్బంది పాల్గొన్నారు.

# గర్భిణీ స్త్రీలు పోషకాహారాన్ని తీసుకోవాలి.

## ఐసిడిఎస్ సిడిపిఓ నిర్మల జ్యోతి.



కల్లూరు సెప్టెంబర్ 13(ప్రజా జ్యోతి) : గర్భిణిగా గుర్తించిన దగ్గర్నుంచి మంచి పోషక విలువలు కలిగిన ఆహారాన్ని తీసుకుంటే సంపూర్ణ ఆరోగ్య వంతులుగా ఉంటారని సిడిపిఓ నిర్మలా జ్యోతి అన్నారు. ఏ సి డి పి ఓ రత్తమ్మ ఆధ్వర్యంలో కల్లూరు మండల పరిధిలోని చుండ్రుపట్ల గ్రామపంచాయతీ పరిధిలోని అంగన్వాడీ కేంద్రాలలో శుక్రవారం నిర్వహించిన పోషకాహార మహోత్సవంలో నిర్మల జ్యోతి మాట్లాడుతూ గర్భిణీలు తప్పకుండా పోషక విలువలు కలిగిన ఆహారం తీసుకుంటే పుట్టబోయే బిడ్డ ఆరోగ్యవంతులుగా పుడతారని, రక్తహీనత సమస్యలు ఉండవని,సుఖప్రసవం అవుతారని అన్నారు. అనంతరం సామూహిక శ్రీమంతాలు చీర,సారే,పువ్వులు, గాజులు,సలిమిడి,స్వీట్లు తో గర్భిణీలకు ఒడి నింపే కార్యక్రమం నిర్వహించారు. ఈ కార్యక్రమంలో సూపర్వైజర్ సుజాత,సంధ్యారాణి సత్యవతి గ్రామ కార్యదర్శి లక్ష్మణరావు,పోషణ అభియాన్ కోఆర్డినేటర్ హరీష్,అంగన్వాడీ టీచర్లు జ్యోతి,పద్మ, మంగ,మణి, లక్ష్మీ కృష్ణవేణి,యశోద తదితరులు పాల్గొన్నారు.

# బిజెపి పార్టీ సభ్యత్వ నమోదు కార్యక్రమం



కార్యక్రమంలో పాల్గొన్న ఖమ్మం పార్లమెంట్ కన్వీనర్ నంబూరి రామలింగేశ్వరరావు



పెనుబల్లి , సెప్టెంబర్ 13 ప్రజాజ్యోతి: పెనుబల్లి మండల బీజేపీ పార్టీ అధ్యక్షుడు బొర్ర నరసింహారావు ఆధ్వర్యంలో శుక్రవారం బిజెపి సభ్యత్వ నమోదు కార్యక్రమం పెనుబల్లి గ్రామంలో నిర్వహించారు. ఈ కార్యక్రమానికి ముఖ్యఅతిథిగా ఖమ్మం పార్లమెంట్ కన్వీనర్ నంబూరి రామలింగేశ్వర రావు హాజరయ్యారు.ఈ నెల రెండో తారీఖున బిజెపి జాతీయ అధ్యక్షులు జేపీ నడ్డా సభ్యత్వ నమోదు కార్యక్రమం ప్రారంభించి మొదటి సభ్యత్వం భారత ప్రధాని నరేంద్ర మోడీ కి అందజేశారు. అప్పటి నుంచి ప్రారంభమైన సభ్యత్వ నమోదు కార్యక్రమం అక్టోబర్ నెలాఖరు వరకు జరుగుతుంది. దేశవ్యాప్తంగా ఇప్పటివరకు నాలుగు కోట్ల మంది మిస్డ్ కాల్ ద్వారా బిజెపి సభ్యత్వం తీసుకున్నారు. దేశవ్యాప్తంగా మొత్తం 20 కోట్ల మంది బిజెపి సభ్యత్వం తీసుకుంటారని ఒక అంచనా. సత్తుపల్లి నియోజకవర్గం నుంచి గత పార్లమెంట్ ఎన్నికలలో 14 వేల ఓట్లు ప్రజలు బిజెపికి వేశారు. నియోజకవర్గ ప్రజలు బిజెపికి ఆకర్షితులు అవుతున్నారు అనడానికి ఇదొక నిదర్శనం. నియోజకవర్గ వ్యాప్తంగా 25 వేల సభ్యత్వాలు నమోదు చేసుకోవడం కోసం బిజెపి శ్రేణులు ప్రయత్నిస్తున్నారని తప్పకుండా ఆ లక్ష్యాన్ని చేరుకుంటామని అన్నారు.ఈ కార్యక్రమంలో జిల్లా అధికార ప్రతినిధి పడిగల మధుసూదన్, గాయం నాగరాజు, తిరుపతమ్మ, వెంకటస్వామి, సత్యనారాయణ రెడ్డి, నాగుబండి వెంకటేశ్వరావు తదితరులు పాల్గొన్నారు.

# జీళ్ళచేర్వు లో ఘనంగా మహా అన్నదాన కార్యక్రమం



అన్నదానం కార్యక్రమాన్ని ప్రారంభించిన జొన్నలగడ్డ రవికుమార్, శ్రీనివాసరెడ్డి



కూసుమంచి సెప్టెంబర్13 ప్రజా జ్యోతి : కూసుమంచి మండలంలోని జీళ్ళచేర్వు గ్రామంలోని బొడ్రాయి బజార్ లో వినాయక విగ్రహం వద్ద ఏ ర్పాటు చేసిన అన్నదాన కార్యక్రమాన్ని నియోజకవర్గ నాయకులు జొన్న లగడ్డ రవికుమార్ , కూసుమంచి క్యాంప్ కార్యాలయ ఇంచార్జ్ బీంరెడ్డి శ్రీనివాసరెడ్డి అతిథులుగా హాజరై ప్రారంభించారు. ముందుగా గ్రామానికి చెందిన కాంగ్రెస్ పార్టీ నాయకులు, బొడ్రాయి బజార్ గణేష్ ఉత్సవ కమిటీ బాధ్యులు నాయకులకు ఘనంగా స్వాగతం పలికారు. అనంత రం గణపతి విగ్రహం వద్ద కాంగ్రెస్ పార్టీ నాయకులు పెండ్ర అంజయ్య పీటలపై కూర్చోని ప్రత్యేక పూజలు చేసిన అనంతరం అన్నదాన కార్యక్రమాన్ని ప్రారంభి మాట్లాడారు. జీళ్ళచెరువు ప్రజలందరిని వినా యకుడు చల్లగా చూడాలని, పాడి పంటలు సమృద్ధిగా పండే విధంగా జీవించాలని కోరారు. ఈ కార్యక్రమంలో కాంగ్రెస్ పార్టీ నాయకులు పెండ్ర అంజయ్య,మొక్క ఉపేందర్, ఇంటూరి పుల్లయ్య, పంజాల రాజేష్, ఐతగాని రంగయ్య, అంబాల లింగయ్య, ఐతగాని కాశీలు రంగయ్య, కత్తి శ్యామ్, గోపి సింహాద్రి, బెజవాడ శ్రీకాంత్, గ్రామస్తులు అంబాల అంజయ్య, కొండం వెంకన్న, వెంకటనారాయణ, వీరబాబు, సైదులు, నాగుల్ మీరా,వీరభద్రం తదితరులు పాల్గొన్నారు.

## అన్నదానంలో పాల్గొన్న కూసంపూడి.

సత్తుపల్లి సెప్టెంబర్13 ప్రజా జ్యోతి.: పట్టణంలోని 23 వార్డులో వినాయక చవితి సందర్భంగా, ఏర్పాటుచేసిన గణనాథుని పూజల్లో మున్సిపల్ చైర్మన్ కూసంపూడి మహేష్ ప్రత్యేక పూజలు పాల్గొని అన్నదానాన్ని ప్రారంభించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ, విఘ్నేశ్వరుని దీవెనలు అందరిపై ఉండాలని, అందరూ కలిసికట్టుగా విగ్రహాన్ని ఏర్పాటు చేసుకోవడం, అభినందనీయమని, ప్రశాంత వాతావరణంలో నిమజ్జనం చేసుకోవాలని, అందరూ అష్టైశ్వర్యాలతో తులతూగాలని కోరారు.ఈ కార్యక్రమంలో వల్లభనేని పవన్, పర్వతానేని వేణు, చాంద్ పాషా, అద్దంకి అనిల్, పంతంగి సాంబ, బిఆర్ఎస్ నాయకులు, గణేష్ ఉత్సవ కమిటీ సభ్యులు తదితరులు పాల్గొన్నారు.



# ఏచూరి మృతికి ఘన నివాళి



పెనుబల్లి, సెప్టెంబర్ 13 (ప్రజాజ్యోతి): సిపిఎం ఆల్ ఇండియా కార్యదర్శి సీతారాంఏచూరి మృతికి సిపిఎం, ప్రజాసంఘాల ఆధ్వ ర్యంలో శుక్రవారం ఘన నివాళులు అర్పించారు. ఈ కార్యక్రమం మండల కార్యదర్శి గాయం తిరుపతిరావు అధ్యక్షతన విఎం బంజర రింగ్ సెంటర్ లో జరిగింది. ఈ సందర్భంగా సిపిఎం జిల్లా కమిటీ సభ్యులు చలమాల విట్టల్ రావు మాట్లాడుతూ పేదల జీవన విధానా న్ని మార్చేందుకు నాటి కాంగ్రెస్ ప్రభుత్వంతో సంప్రదించి ఉపాధి హామీ పథకం అటవీ హక్కుల చట్టం, ఏర్పాటు చేయించారు అన్నా రు. పార్లమెంటరీ నాయకుడిగా ప్రజా సమస్యలపై చేస్తున్న ఆయన ప్రసంగాలు అధికార పార్టీ నాయకుల ఆసక్తికరంగా ఆలోచిం పజేసేలా ఉండేవి అన్నారు. ఏచూరి చిత్రపటానికి పూల మాల వేసి నివాళులర్పించారు. ఈ కార్యక్రమంలో న్యూ డెమోక్రసీ నాయకులు బీరెల్లి లాజరు, పౌర హక్కుల సంఘం నాయకులు కాటినేని శ్రీనివాసరావు, సిపిఐ మండల నాయకులు పొదిలి భాస్కరరావు, బీసీ సెల్ నాయకులు పంతంగి వెంకటేశ్వరరావు, ప్రజా సంఘాల నాయకులు తడికమళ్ళ చిరంజీవి, తాండ్ర రాజేశ్వరరావు, వంగ గిరిజాపతి, మిద్దె స్వామి, సండే సత్యం, నాగమణి, ఎస్ఎఫ్ఐ జిల్లా నాయకులు బెజవాడ సాయిశేషు తదితరులు పాల్గొన్నారు.

# ఈనెల 19 నుండి పెనుబల్లి మండల స్థాయి క్రీడలు




పెనుబల్లి, సెప్టెంబర్ 13 ప్రజాజ్యోతి : స్కూల్ గేమ్స్ ఫెడరేషన్ వారి ఆధ్వర్యంలో నిర్వహించే పెనుబల్లి మండల స్థాయి క్రీడలు 2024 కు సంబంధించిన సన్నాహక సమావేశం పెనుబల్లి మండల విద్యాశాఖ అధికారి సిహెచ్ వెంకటేశ్వరరావు అనుమతితో వి.ఎం బంజర హై స్కూల్ ప్రధానోపాధ్యాయులుఎస్ సత్యనారాయణ అధ్యక్షతన వివి రామారావు,బండి రాము పీడీ ఆధ్వర్యంలో విఎం బంజర హై స్కూల్ నందు శుక్రవారం నిర్వహించడం జరిగింది. ఈ సమావేశానికి మండలంలోని ప్రభుత్వ, ప్రైవేటు పీఈటీ మరియు ఫిజికల్ డైరెక్టర్లు హాజరైనారు. మండల స్థాయి క్రీడలు ఈనెల 19, 20 తేదీల్లో టి.ఎస్ మోడల్ స్కూల్ టేకులపల్లి నందు నిర్వహించడం జరుగుతుంది. అండర్ 14 మరియు అండర్ 17 విభాగాలలో బాల బాలికలకు కబడ్డీ, ఖో -ఖో, వాలీబాల్ క్రీడలు మరియు అథ్లెటిక్స్ నిర్వహించబడును. క్రీడల్లో పాల్గొనదలిచిన టీంలు తమ ఎంట్రీలను 18 వ తేదీలోగా పంపించవలసిందిగా పేర్కొనడం జరిగింది. 19 వ తేదీన బాలికలు, 20వ తేదీన బాలురకు క్రీడా పోటీలు నిర్వహించబడును. ఈ క్రీడా పోటీలకు కన్వీనర్ గా మోడల్ స్కూల్ ప్రిన్సిపాల్ నాగరాజు, ఆర్గనైజింగ్ సెక్రటరీగా దుర్గయ్య పీడీ వ్యవహరించనున్నారు. ఈ సమావేశం కు దుర్గయ్య పీడీ, అనంతలక్ష్మి పీడీ, రాజకుమారి పిడి, కృష్ణ కుమారి పిఈటీ, రవీంద్రబాబు పీడీ, శేషు పీడీ, నరసింహారావు పిఈటీ, వెంకటేశ్వర్లు పిఈటీ తదితరులు పాల్గొన్నారు.

## ఘనంగా హిందీ దినోత్సవ కార్యక్రమం



బోనకల్,సెప్టెంబరు13,ప్రజాజ్యోతి:మండల పరిధిలోని రావినూ తల ఉన్నత జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాలలో శుక్రవారం హిందీ దినో ఓత్సవము ఘనంగా నిర్వహించారు.ఈ కార్యక్రమం హిందీ ఉపాధ్యాయులు ఎమ్మార్ గాసుద్దిన్ ఆద్వర్యంలో నిర్వహించడం జరిగింది.గౌసుద్దిన్ మాట్లాడుతు హింది యొక్క గొప్పతనాన్ని గురించి వివరించారు.పిల్లలు కేరింతలు,ఉపన్యసాలు చెప్పునారు. ఇంకా సాంస్కతిక కార్యక్రమాలు నిర్వహించారు.విజేతలకు బహుమతులు అందజేశారు.ఈ కార్యక్రమంలో పాఠశాల ప్రధానోపాధ్యాయులు దామల పుల్లయ్య,ఉపాధ్యాయులు కోటీశ్వరరావు, ఇ.శ్రీనివాసరావు,గౌసుద్దీన్,ప్రమీల పాల్గొన్నారు.

## ఆర్.డబ్ల్యు.ఎస్ ఆఫీసును పరిశీలించిన ఎమ్మెల్యే మట్టా.



సత్తుపల్లి సెప్టెంబర్13 ప్రజా జ్యోతి.: పట్టణంలోని ఆర్.డబ్ల్యు. ఎస్ కార్యాలయాన్ని సత్తుపల్లి శాసన సభ్యురాలు డాక్టర్ మట్టా రాగమయి దయానంద్ శుక్రవారం పరిశీలించారు. ఈ సందర్భం గా కార్యాలయంలోని రికార్డులను పరిశీలించి, చేపట్టిన పనులు ఎంత వరకు వచ్చాయి, నీటి సరఫరాకు ఏమైనా ఇబ్బంది ఉందా, ప్రజలకు ఇంకా ఏమైనా సౌకర్యాలు చేయ్యాలా, మీ కార్యాలయం నుంచి ఏమి కావాలన్నా నేరుగా నన్ను కలవచ్చు అని, ఎట్టి పరిస్థితుల్లోనూ ప్రజలకు ఇబ్బంది కలగకుండా చూడాలని కోరారు. ఈరోజు నూతనంగా బాధ్యతలు తీసుకున్న డి.ఈ జయలక్ష్మిని అభినందించారు. ప్రజలకు మంచి సేవలు అందించాలని సూచించారు. అనంతరం సిబ్బంది ఎమ్మెల్యేలు శాలువాలతో ఘనంగా సత్కరించారు. ఆమె వెంట వ్యవసాయ మార్కెట్ చైర్మన్ దోమ ఆనంద్ బాబు సిబ్బంది ఉన్నారు.

## సిరిపురం అంగన్ వాడిలో అన్నప్రాసన, అక్షరాభ్యాస కార్యక్రమం.



వైరా, సెప్టెంబర్ 13 ( ప్రజా జ్యోతి ): వైరా మండల పరిధిలోని సిరిపురం గ్రామంలో రెండవ అంగన్వాడీ కేంద్రంలో శుక్రవారం అన్నప్రాసన, అక్షరాభ్యాస కార్యక్రమం నిర్వహించారు. పోషణ అభియాన్ కార్యక్రమంలో భాగంగా చిన్నారులకు ఈ కార్యక్రమం చేపట్టారు. ఈ కార్యక్రమానికి సూపర్వైజర్ సరిత హాజరై పలు సూచనలు చేశారు. పౌష్టికాహారం తీసుకోవాలని, పండ్లు, కూరగాయలు, పాలు తదితర వాటిని తీసుకొని ఆరోగ్యంగా ఉండాలని సూచించారు. ఈ కార్యక్రమంలో అంగన్వాడి టీచర్ ప్రమీల, ఆయా మీరంభీ, పలువురు గ్రామ పెద్దలు పాల్గొన్నారు.

# డీసీసీబీ బ్యాంక్ మేనేజర్ పాముల మంగయ్య బదిలీ



కూసుమంచి సెప్టెంబర్ 13 ప్రజా జ్యోతి : కూసుమంచి మండల కేంద్రంలోని డీసీసీబి బ్రాంచ్ మేనేజర్ పాముల మంగయ్య బదిలీపై ఖమ్మం మెయిన్ బ్రాంచ్ కు వెళ్తున్నందున బ్రాంచ్ సిబ్బంది వీడ్కోలు సమావేశం నిర్వహించారు. ఈ సందర్భంగా డీసీసీబీ కూసుమంచి బ్రాంచి లో ఏర్పాటు చేసిన కార్యక్రమంలో ఆ బ్రాంచి సిబ్బంది పూల బొకే అందజేసి శాలువాతో ఘనంగా సన్మానించారు. ఈ సందర్భంగా బ్రాంచి మేనేజర్ పాముల మంగయ్య మాట్లాడుతూ బ్యాంక్ అభివృద్ధికి చేసిన సేవలు మరువలేనిది అని, అటు బ్యాంకుకు వచ్చే వివిధ రకాల కస్టమర్లు బ్యాంకు సిబ్బందితో వ్యవహరించిన తీరు బ్యాంకు ఉద్యోగస్తులకు ఆదర్శమన్నారు. ఈ కార్యక్రమంలో కూసుమంచి మాజీ ఎంపీటీసీ మాదాసు ఉపేందర్ రావు హాజరై బ్రాంచ్ మేనేజర్ మంగయ్యకు శుభాకాంక్షలు తెలియజేశారు. ఎంపీటీసీ మాట్లాడుతూ గత రెండు సంవత్సరాల నుండి బ్యాంకు ను బ్యాంకు మేనేజర్ పాముల మంగయ్య బ్యాంకు ఖాతాదారులతో సఖ్యతగా మెలుగుతూ, ప్రతి గ్రామంలో మీటింగ్ లో ఏర్పాటు చేసి డ్వాక్రా మహిళలకు గ్రూపులకు రుణాలు ఇచ్చి, గత రెండు సంవత్సరాల నుంచి బంగారం లోన్లు ఖాతాదారులకు రూ 5 కోట్ల నుంచి రూ 12 కోట్ల వరకు పెంచి కస్టమర్లను ఇబ్బంది పెట్టకుండా 15 నిమిషాలలో బంగారంపై రుణాలు ఇచ్చి పంపించేవారు.ఇలాంటి మేనేజర్ ఇంత తొందరగా బదిలీపై వెళ్లడంతో మాకు చాలా బాధాకరంగా ఉందన్నారు. ఖాతాదారుల కు సేవలందిస్తూ వారి పేరు చిరస్థాయిగా నిలిచే విధంగా సేవలందించారని మాజీ ఎంపీటీసీ మాదాసు ఉపేందర్ రావు కొనియాడారు ఈ కార్యక్రమంలో బ్యాంకు సిబ్బంది ఫీల్డ్ ఆఫీసర్ ఉపేంద్రయ్య, అసిస్టెంట్ మేనేజర్ గీతాంజలి, గాయత్రి, క్యాషియర్ నాగలక్ష్మి, మెసెంజర్ నారాయణ, అజీమ్, మాజీ ఎంపీటీసీ మాదాసు ఉపేందర్ రావు, కొండా శ్రీనివాసరావు, కొలిక పొంగు సతీష్,గ్రామస్తులు తదితరులు పాల్గొన్నారు.

# బి.ఆర్.ఎస్ నాయకులు అరెస్ట్.

### నిరసన తెలిపేందుకు హైదరాబాదు వెలుతుండగా అరెస్ట్.



సత్తుపల్లి సెప్టెంబర్13 ప్రజా జ్యోతి.: పేరు లో గాంధీ పెట్టుకొని గుండాగిరీ చేస్తున్న ఎమ్మెల్యే అరికపూడి గాంధీ మీద కఠిన చర్యలు తీసుకోవాలని సత్తుపల్లి మున్సిపల్ చైర్మన్ కూసంపూడి మహేష్ శుక్రవారం డిమాండ్ చేశారు.. మాజీ మంత్రివర్యులు తన్నీరు హరీష్ రావు, తదితరుల అరెస్ట్ కు నిరసనగా హైదరాబాద్ కు వెళ్ళడానికి సిద్ధమైన సత్తుపల్లి బి ఆర్ ఎస్ శ్రేణులను పోలీసులు అడ్డుకొని పోలీస్ స్టేషన్ కు తరలించారు.ఈసందర్భంగా ఆయన మాట్లాడుతూ కెసిఆర్ హయాంలో ధర్నా చౌక్ ఎత్తేస్తే.. వ్యాంగ్యంగా మాట్లాడిన రేవంత్ రెడ్డి నేడు ప్రజాస్వామ్యం ను ఖునీ చేశాడన్నారు. బి ఆర్ ఎస్ ఎమ్మెల్యే గా గెలిచి కాంగ్రెస్ లోకి వెళ్లిన ప్రజా పద్దుల చైర్మన్ పదవి ని అరికపూడి గాంధీ కి ఎలా ఇస్తారని ఆయన ప్రశ్నించారు.తాను బి ఆర్ ఎస్ లోనే ఉన్నానని గాంధీ చెప్పడం సిగ్గుచేటన్నారు.. పాడి కౌశిక్ ను హౌస్ అరెస్ట్ చేసిన పోలీసులు అరికపూడి గాంధీ, అయన అనుచరులను స్వేచ్ఛగా ఎమ్మెల్యే పై దాడి చేసేలా సహకరించారని ఆరోపించారు.. గాంధీ బి ఆర్ ఎస్ ఎమ్మెల్యే అయితే తెలంగాణ భవన్ కు రావాలని, చిల్లర రాజకీయాలకు పాల్పడుతున్నారని విమర్శించారు..శాంతియుతంగా నిరసన తెలుపుతున్న మాజీ మంత్రివర్యులు తన్నీరు హరీష్ రావు తో సహా ఎమ్మెల్యే లను, బి ఆర్ ఎస్ శ్రేణులను అరెస్ట్ చేయడంపై తీవ్రంగా ఖండించారు.. హరీష్ రావు గాయపడ్డా దౌర్జన్యం గా తీసుకెళ్లడం వారి ఆరాచకానికి నిదర్శనమన్నారు..అరెస్ట్ అయిన వారిలో సత్తుపల్లి కౌన్సిలర్స్ అద్దంకి అనిల్, చాంద్ పాషా, గుండ్ర రాఘవేంద్రరావు, బిఆర్ఎస్ మేకల నరసింహారావు, నాయకులు నడ్డి ఆనందరావు, అబ్దుల్లా, జొన్నలగడ్డ కృష్ణ తదితరులు ఉన్నారు.

# ఎర్ర సూరిడు ఏచూరికి అశ్రునివాళి.

### సిపిఎం జాతీయ కార్యదర్శి సీతారాం ఏచూరి మృతికి ముదిగొండలో నివాళులర్పిస్తున్న ఆపార్టీ నాయకులు.

ముదిగొండ సెప్టెంబర్13(ప్రజా జ్యోతి) : సీపీఐ(ఎం) జాతీయ ప్రధానకార్యదర్శి సీతారాం ఏచూరి మృతికి విచారం వ్యక్తం చేస్తూ సిపిఐ(ఎం) జాతీయ కమిటీ పిలుపుమేరకు ముదిగొండలో ఏచూరి చిత్రపటానికి సిపిఐ(ఎం) నాయకులు పూలదండ వేసి పుష్పగుచ్చాలతో ఘనంగా నివాళులర్పించారు.అనంతరం జరిగిన సభలో మండల కార్యదర్శి బట్టు పురుషోత్తం మాట్లాడుతూ ఏచూరి మరణం సీపీఐ(ఎం) పార్టీకి కాక,దేశానికి కూడా తీరని లోటని పేర్కొన్నారు. ఆసియా ఖండంలో,అర్థశాస్త్రంలో ఏచూరి గోల్డ్ మెడల్ పొందారని,దేశం గర్వించదగ్గ నాయకున్ని కోల్పోయిందన్నారు.రాజ్యసభ సభ్యునిగా 10 సంవత్సరాలుపాటు,పార్లమెటులోనూ పలు సంస్కరణలకు శ్రీకారం చుట్టారని ఏచూరి సేవలను ఆయన కొనియాడారు. ఈకా ర్యక్రమంలో సిపిఐ ఓ(ఎం) నాయకులు రాయల శ్రీనివాసరావు, మందరపు వెంకన్న, పద్మావతి,మంకెన దామోదర్, ఇరుకు నాగేశ్వరరావు,వేల్పుల భద్రయ్య, బట్టు రాజు,మెట్టెల సతీష్,కాంచాని లింగయ్య,రవి, ఇరుకు వెంకటేశ్వర్లు,కటారి హుస్సేన్ తదితరులు పాల్గొన్నారు.



# రోడ్డు మరమ్మతులు చేయాలని డివైఎఫ్ఐ నిరసన.

**,ముదిగొండ ప్రధాన రహదారి పారిశ్రామిక ప్రాంతంలో గుంతల పడిన రోడ్డును మరమ్మతులు చేయాలని నిరసన వ్యక్తం చేసిన డివైఎఫ్ఐ నాయకులు.**



ముదిగొండ సెప్టెంబర్13(ప్రజా జ్యోతి) : మండల కేంద్రమైన ముదిగొండ నుండి ఖమ్మం వెళ్లే ప్రధాన రహదారి పారిశ్రామిక ప్రాంతంలో రోడ్డు పూర్తిగా ధ్వంసమై గుంతల పడి నీళ్ళు నిలవడంతో వాహనదారులు ఇబ్బంది పడుతున్నారని రోడ్డు మరమ్మత్తులు చేయాలని డిమాండ్ చేస్తూ భారత ప్రజాతంత్ర యువజన సమాఖ్య(డివైఎఫ్ఐ) ఆధ్వర్యంలో శుక్రవారం నిరసన వ్యక్తం చేశారు. ఈసందర్భంగా డివైఎఫ్ఐ మండల అధ్యక్షులు బట్టు రాజు మాట్లాడుతూ పారిశ్రామిక ప్రాంతంలో రోడ్లపై భారీగా గుంతలు పడి నీళ్ళు నిలవడంతో ప్రయాణికులు ప్రమాదాలకు గురవుతున్నారన్నారు. ఖమ్మంకు కూతవేటు దూరంలో ఉన్న ముదిగొండ రహదారి అధ్వానంగా మారిందన్నారు. ఇప్పటికైనా జిల్లా ఉన్నతాధికారులు స్పందించి రోడ్డుకు మరమ్మతులు చేయాలని ఆయన డిమాండ్ చేశారు. మరమ్మత్తులు చేయని యెడల ఆందోళన ఉధృతం చేస్తామని బట్టు రాజు హెచ్చరించారు. ఈకార్యక్రమంలో డివైఎఫ్ఐ మండల కార్యదర్శి మెట్టెల సతీష్,నాయకులు పుచ్చకాయల సురేష్ చింతలచెరువు నాగరాజు, పారుపల్లి నాగేశ్వరరావు,వేల్పులలక్ష్మణ్,కాంచానిరవి తదితరులు పాల్గొ న్నారు.


## అందరం కలుద్దాం.. వరద బాధితులకు అండగా నిలబడదాం..

**.ఎంఎల్ఏ మట్టా.**

**షాపు షాపుకు నడుచుకుంటూ విరాళాలు సేకరించిన ఎమ్మెల్యే.**

**మన ఖమ్మం... మన సాయం.**





సత్తుపల్లి సెప్టెంబర్13 ప్రజా జ్యోతి.: ఇటీవల కురిసిన భారీ వర్షాలకు ఖమ్మంలో నష్టపోయిన, వరద బాధితులకు మన తరపున ఎంతో కొంత చేయూతని అందించాలని ఉద్దేశంతో శుక్రవారం సత్తుపల్లి శాసనసభ్యులు డాక్టర్ మట్టా రాగమయి దయానంద్ పట్టణంలోని షాపు, షాపుకు, నడుచుకుంటూ వరద బాధితులకు సాయం చేద్దాం, అని పట్టణంలోని షాపులన్నీ తిరిగి విరాళాలు సేకరించారు. ఈ సందర్భంగా ఆమే మాట్లాడుతూ విపత్తులు, వరదలు వల్ల సర్వం కోల్పోయిన వారు ఉన్నారని, మన వంతుగా వారికి చేయూతగా ఉండటం మన కర్తవ్యం అని, శాసన సభ్యురాలు హెూదాని పక్కనపెట్టి ,వరద బాధితుల కోసం ఈ విరాళాలు సేకరిస్తున్నానని, మన వంతుగా ఎంతో కొంత తోడ్పాటు అందిస్తే, వారికి అండగా నిలబడిన వారము అవుతామని, ఈ నిర్ణయం తీసుకున్నాను అన్నారు. దీని ద్వారా షాపుల యజమానులు ప్రతి ఒక్కరు స్పందించారని అభినందనలు తెలిపారని ఎక్కువ విరాళాలు కూడా అందించారని, పట్టణంలోని ప్రజలు అభినందనలలు తెలిపినారు అన్నారు. ఆమె వెంట వ్యవసాయ మార్కెట్ చైర్మన్ దోమ ఆనందబాబు, గాదె చెన్నారావు, గొర్లమారి రామ్మోహన్ రెడ్డి, మానుకోట ప్రసాద్, మట్టా చెన్నారావు రఫీ ,యునిస్, వంగరి రాకేష్, రామారావు, డిఎన్ చారి, పల్లె రామకృష్ణ, గఫార్, గణేష్ ,మణి,కాంగ్రెస్ నాయకులు, కార్యకర్తలు అధిక సంఖ్యలో పాల్గొన్నారు.

# యడవల్లి హైస్కూల్లో హిందీ దివస్ దినోత్సవం.



ముదిగొండ సెప్టెంబర్ 13(ప్రజా జ్యోతి) : జాతీయ హిందీ దినోత్సవం సందర్భంగా మండలపరిధిలో యడవల్లి జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాలలో శుక్రవారం హిందీ దివస్ దినోత్సవం వేడుకలు ఘనంగా నిర్వహించారు. ఈసందర్భంగా హై స్కూల్ ప్రధానోపాధ్యాయురాలు నాగలక్ష్మి మాట్లాడుతూ భారతదేశ భాషలలో హిందీ భాషా ప్రముఖ మైనదన్నారు. హిందీ భాష దేశమంతటా మాట్లాడుకునే భాషని, విద్యా ర్థులు తప్పనిసరిగా హిందీ భాష నేర్చుకోవాలన్నారు. హిందీని జాతీయ భాషగా గుర్తించా లన్నా రు. ఈకార్యక్రమంలో హిందీ ఉపాధ్యా యులు బి శ్రీనివాసరావు,ప్రాథమిక, ఉన్నత పాఠశాలలా ఉపాధ్యాయని, ఉపాధ్యా యులు పాల్గొన్నారు.

## రేజర్ల ఉన్నత పాఠశాలలో హిందీ దివస్



సత్తుపల్లి రూరల్, సెప్టెంబర్ 13: (ప్రజా జ్యోతి) మండల పరిధిలో రేజర్ల గ్రామం జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాలలో అంతర్జాతీయ భాష హిందీ ఔన్నత్యాన్ని చాటిచెప్పుతూ హిందీ దివస్ కార్యక్రమాన్ని నిర్వహించారు. దీనిలో భాగంగా విద్యార్థిని విద్యార్థులకు హిందీ భాష పై వ్యాసరచన పోటీలు నిర్వహించారు. ఈ పోటీల్లో గెలుపొందిన A. లాస్య శ్రీ, అజయ్, ఇ.మేఘన లకు ప్రధానో పాధ్యాయురాలు నాగమణి బహుమతి ప్రధానం చేశారు. ఈ సంద˘ర్భంగా పాఠశాల హిందీ ఉపాధ్యాయులు నేరేటి కామేశ్వర రావు మా ట్లాడుతూ హిందీ భాష యొక్క గొప్పతనాన్ని ఆవశ్యకతను వివరిస్తూ హిందీ భాష ఉపాధ్యాయులకు తెలంగాణ కాంగ్రెస్ ప్రభుత్వంలో పదోన్నతులు కల్పించిన ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి కి కృతజ్ఞతలు తెలిపారు. ఈ కార్యక్రమంలో నాగిరెడ్డి, అమరా రెడ్డి, క మల కుమారి చెన్నకేశవరెడ్డి, చారి, అనిత బీఈడీ శిక్షణ ఉపాధ్యా యులు పాల్గొన్నారు.

# సీతారాం ఆశయాలను ముందుకు తీసుకెళ్తాం..



చింతకాని సెప్టెంబర్ 13 ప్రజా జ్యోతి : సిపిఎం చింతకాని మండల కమిటీ ఆధ్వర్యంలో సిపిఎం కార్యాలయంలో సీతారామ ఏచూరి సంతాప సభ జరిగింది ముందుగా సీతారాం ఏచూరి చిత్రపటానికి సిపిఎం రాష్ట్ర కమిటీ సభ్యులు పొన్నవెంకటేశ్వరరావు సిపిఎం జిల్లా నాయకులు సామినేనిరామారావు సిపిఎం మండల కార్యదర్శి మడిపల్లి గోపాలరావు పూలమాల పూలమాలవేసి నివాళులు అర్పించారు.. ఈ సందర్భంగా పొన్నం వెంకటేశ్వరరావు మాట్లాడుతూ సిపిఎం పార్టీ దేశం గొప్ప రాజకీయ నాయకుడిని కోల్పోయిందని ఆయన మరణం కమ్యూనిస్టు ఉద్యమానికి తీరని లోటు అని ఈరోజు దేశంలో పేద ప్రజలకు ఆసరాగా ఉన్న ఉపాధి హామీ పథకం సీతారాం ఏచూరి రూపొందించిన పథకం అని రైతాంగ ఉద్యమా ఓలకు కార్మిక ఉద్యమాలకు దశాబ్దాలుగా నాయకత్వం వహించి పోరాటాల్లో ప్రత్యక్షంగా భాగస్వామ్యం సమస్యల పరిష్కారానికి కృషి చేశారని పార్లమెంట్ ప్రజల ఎదుర్కొంటున్న సమస్యలు చర్చకు పెట్టి పరిష్కారం మార్గం చూపి అనేక మందికి ఆదర్శంగా నిలిచారని కొనియాడారు... ఈ సందర్భంగా సిపిఎం జిల్లా నాయకులు సామినేని రామారావు మాట్లాడుతూ ఏ సిద్ధాంతం కోసం ఏచూరి తన జీవితాంతం పోరాడారో ఆ సిద్ధాంతం కోసం పార్టీ పేద ప్రజల కష్టజీవుల కోసం పోరాడటమే ఆయనకు ఇచ్చే నివాళి ఆయన బాటలో పయనించాలని పిలుపునిచ్చారు ఈ సంతాప సభలో సిపిఎం మండల కార్యదర్శి మడిపల్లి గోపాలరావు వత్సవాయి జానకి రాములు నన్నక కృష్ణమూర్తి గడ్డం రమణ రాచబంటి రాము మద్దిన్ని బసవయ్య పులియజ్ఞ నారాయణ దేశభైన ఉపేందర్ లింగం కోటేశ్వరరావు ఆళ్ల మాధవరావు మడిపల్లి కిరణ్ బాబు మాదిని రవి గడ్డం కోటేశ్వరరావు కంద బోస్ జల్లేపల్లి పుల్లయ్య తదితరులు పాల్గొన్నారు

# ఓటర్ల జాబితా విడుదల చేసిన మండల అధికారులు




### తప్పులుంటే సరిచేసుకోండి...

### మండల అభివృద్ధి అధికారి: డి. అన్నపూర్ణ

పెనుబల్లి, సెప్టెంబర్ 13 ప్రజాజ్యోతి: ఖమ్మం జిల్లా ఎన్నికల అధికారి ఆదేశానుసారం గ్రామపంచాయతీ రెండవ సాధారణ ఎన్నిక కొరకు గ్రామపంచాయతీ యొక్క వార్డ్ వారి ముసాయిదా ఓటర్ల జాబితా ను పెనుబల్లి మండల అభివృద్ధి అధికారి అన్నపూర్ణ శుక్రవారం విడుదల చేసి సంబంధిత గ్రామపంచాయతీ కార్యాలయాల నోటీస్ బోర్డులు మరియు మండల ప్రజాపరిషత్ కార్యాలయ నోటీసు బోర్డుపై ఉంచడమైనదని తెలిపారు. గ్రామపంచాయతీ వార్డువారి ఓటర్ల జాబితా విషయంలో ఏమైనా అభ్యంతరాలు ఉన్న ఎడల తేదీ ఈ నెల 14 నుండి 21 వ తేదీ వరకు మండల ప్రజా పరిషత్ కార్యాలయం పెనుబల్లి నందు అభ్యంతరములు స్వీకరించబడునని, ఈ అవకాశాన్ని మండల ప్రజలకు సద్వినియోగం చేసుకోవాలని కోరారు.

# విద్యుత్ షాక్ తో రైతు మృతి



వైరా/ తల్లాడ, సెప్టెంబర్ 13 ( ప్రజా జ్యోతి ): ఖమ్మం జిల్లా,తల్లాడ మండలం రంగాపురం గ్రామంలో విద్యుత్ షాక్ తో రైతు మృతి ఎర్రమల వెంకటరెడ్డి అనే రైతు తన పంట పొలం సమీపంలోని వాగు వద్ద విద్యుత్ మోటర్ ఆన్ చేస్తుండగా విద్యుత్ షాక్ తగిలి మృతి చెందాడు.

# జై భీమ్ వినాయక ఉత్సవ కమిటీ ఆధ్వర్యంలో మహా అన్నదానం





### -కార్యక్రమాన్ని ప్రారంభించిన వైరా ఎస్సై వంశీకృష్ణ భాగ్యరాజ్

వైరా, సెప్టెంబర్ 13 ( ప్రజా జ్యోతి ): ఖమ్మం జిల్లా వైరా మున్సిపాలిటీ పరిధిలోని 14 వార్డు గుట్టల బజార్ నందు, వినాయక చవితి సందర్భంగా జై భీమ్ వినాయక ఉత్సవ కమిటీ ఆధ్వర్యంలో వినాయక నవరాత్రులు ఘనంగా నిర్వహిస్తున్నారు. దీనిలో భాగంగా శుక్రవారం నాడు జై భీమ్ వినాయక ఉత్సవ కమిటీ ఆధ్వర్యంలో మహా అన్నదాన కార్యక్రమాన్ని ఘనంగా నిర్వహించారు. ఈ కార్యక్రమానికి ముఖ్యఅతిథిగా వైరా ఎస్సై వంశీకృష్ణ భాగ్యరాజు పాల్గొని అన్నదాన కార్యక్రమాన్ని ప్రారంభించారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ, యూత్ అంతా కలిసి వినాయక నవరాత్రులు నిర్వహించడం చాలా ఆనందంగా ఉందని. దానితో పాటుగానే వినాయకుడి నిమర్జనం కార్యక్రమానికి పోలీసు వారు చేపట్టిన నియమ నిబంధనలు పాటిస్తూ వినాయక నిమజ్జనాన్ని నిర్వహించాలని వారు పేర్కొన్నారు. ఈ కార్యక్రమంలో జై భీమ్ వినాయక ఉత్సవ కమిటీ సభ్యులు తదితరులు పాల్గొన్నారు.

# కెనరా బ్యాంక్ ఆఫీసర్స్ అసోసియేషన్ వితరణ






ఖమ్మం టౌన్, సెప్టెంబర్ 13, ప్రజాజ్యోతి: ఇటీవల ఖమ్మం పట్టణంలోని మున్నేరు బొక్కలు గడ్డ, కరుణగిరి పద్మావతి నగర్ ప్రాంతాల్లో సృష్టించిన వరద బీభత్సానికి స్పందించిన కెనరా బ్యాంకు ఆఫీసర్స్ అసోసియేషన్ తమ వంతు సహాయాన్ని అందజేశారు. కెనరా బ్యాంక్ ఆఫీసర్ అసోసియేషన్ జనరల్ సెక్రెటరీ కె రవికుమార్ వైస్ ప్రెసిడెంట్ లింగారెడ్డి ఆధ్వర్యంలో ఖమ్మం కెనరా బ్యాంక్ సిబ్బంది సహకారంతో పెద్ద ఎత్తున నిత్యవసర సరుకులు అందజేశారు. సుమారు 100 కుటుంబాలకు బియ్యం, పప్పు దినుసులు తదితరులు అందించారు. ఈ కార్యక్రమంలో డిప్యూటీ జనరల్ సెక్రెటరీ, వరంగల్ రీజినల్ సెక్రటరీ హెచ్డీ ప్రసాద్ హనుమకొండ రీజనల్ సెక్రటరీ విక్రం ఖమ్మం జిల్లా సెక్రెటరీ రామకృష్ణ, భాను, రమేష్, ఎర్రయ్య, భార్గవ్, వెంకటేష్, అఖిల శివ, నాగేశ్వర్ రావు, ఫిరోజ్ తదితరులు పాల్గొన్నారు

## ఏచూరి దేశానికి దిశానిర్దేశం

-మొదటిపేజీ తరువాయి

సిద్దాంతమంటే బీజేపీ సైతం ఏచూరిని ఉత్తమ పార్లమెంటేరియన్‌గా ఎంపిక చేయాల్సిన ఆవశ్యకత ఏర్పడిరదంటే ఆయన వ్యక్తిత్వం ఎంతటి మహోన్నతమో అర్థం అవుతుందన్నారు. ఉన్నత కుటుంబంలో పుట్టి పెరిగినా.. యూపీఎస్సీ ఆలిండియా ర్యాంకర్‌గా.. జేఎన్‌యూ అధ్యక్షుడుగా.. ఆయన చూపించిన పోరాట పటిమ కీర్తించదగినదని అన్నారు. ఎమర్జెన్సీ విధించిన అప్పటి ప్రధాని ఇందిరాగాంధీ సైతం కమ్యూనిస్టుల నేతృత్వంలో ఏచూరి పోరాటపటిమకు తలొగ్గక తప్పలేదని తెలిపారు. వర్తమాన పరిస్థితులకు అనుగుణంగా రాజకీయాలను మలుస్తూ.. ఇండియా కూటమి ఆవిర్భావానికి రూపకల్పన చేసిన వారిలో ముఖ్యులు ఏచూరి అన్నారు. ఉపాధిహామీ చట్టం, సమాచార హక్కు చట్టం, అటవీహక్కుల పరిరక్షణ చట్టం వంటి ఎన్నో ప్రజోపయోగ చట్టాల రూపకల్పనలో సీతారాం ఏచూరి పాత్ర ఎనలేనిదని విశ్లేషించారు. అంతర్జాతీయ కమ్యూనిస్టులను సమన్వయం చేసుకోవడంతో పాటు సాధారణ సంబంధాలను నెరపడంలోనూ ఏచూరి ముందుండేవారని చెప్పారు. మార్క్సిజం విలువల కోసం పనిచేసిన మహోన్నత వ్యక్తిగా పేర్కొన్నారు. ఏచూరి సిద్ధాంతం కమ్యూనిస్టులకు ప్రేరణ: బాగం హేమంతరావు సీతారాం ఏచూరి సిద్ధాంతం కమ్యూనిస్టులకు ఓ ప్రేరణ, స్ఫూర్తిదాయకమని సీపీఐ రాష్ట్ర కార్యదర్శివర్గ సభ్యులు బాగం హేమంతరావు పేర్కొన్నారు. 90వ దశకంలో నూతన ఆర్థిక విధానాలు, సోవియట్ యూనియన్ పతనం వంటి క్లిష్ట పరిస్థితుల్లో ఏచూరి కమ్యూనిస్టులకు ఓ ధైర్యంగా ఉన్నారని తెలిపారు. ఆయన మరణం దేశ రాజకీయాలు, లౌకిక ప్రజాస్వామ్య శక్తులకు తీరని లోటని అన్నారు. మార్క్సిజం%-%లెనినిజం శాస్త్రీయమైనది అదే శాశ్వతమని తన రచనల ద్వారా నిరూపించారని తెలిపారు. భారతం, రామాయణ ఇతివృత్తాల ఆధారంగా సమకాలీన అంశాలను విశ్లేషిస్తూ దేశ ప్రజానీకానికి ఉపయోగపడే కమ్యూనిస్టు భావజాల వ్యాప్తికి కృషి చేశారని వివరించారు. ఏచూరి అమరుడు %-% అజరామరుడు అని పేర్కొన్నారు.భారత రాజ్యాంగ పీఠికలో అంశాల ఆధారంగా రచనలు: కొల్లి సత్యనారాయణ భారత రాజ్యాంగ పీఠికలో అంశాల ఆధారంగా సీతారాం ఏచూరి రచనలు చేశారని ఐలూ రాష్ట్ర కార్యదర్శి కొల్లి సత్యనారాయణ తెలిపారు. స్టడీ అండ్ స్ట్రగుల్ సిద్ధాంతాన్ని ఎస్ఎఫ్ఐ కి ఆపాదించిన ఘనత ఏచూరిదే అన్నారు. న్యాయ వ్యవస్థపైన తన అభిప్రాయాలను వెల్లడిరచడంలో ఆయన ఎప్పుడూ ముందుండేవారన్నారు. భావ ప్రకటనా స్వేచ్ఛను హరించేందుకే భారత న్యాయవ్యవస్థలో మార్పులు చేశారని, నూతన చట్టాలు తీసుకువచ్చారని విశ్లేషణలను ఏచూరి తన రచనలు, ఉపన్యాసాల ద్వారా వెల్లడిరచారని తెలిపారు. 1978లో ఎస్ఎఫ్ఐలో తాను పనిచేస్తున్నప్పుడు తొలిసారి ఏచూరిని కలిసినప్పుడు ఆయనలో ఆవేశం, ఉద్రేకం చూశానని, కానీ ఆ తరువాతి కాలంలో ఆయన పరిణతి పొందిన తీరు భారత రాజకీయ ముఖచిత్రాన్నే మార్చివేసిందని అన్నారు.

ప్రజా ఉద్యమాలు, పార్లమెంట్‌లో దిట్ట: పి.సోమయ్య

ప్రజా ఉద్యమాల నిర్వహణ, పార్లమెంట్‌లో వివిధ అంశాలను విశ్లేషించడంలో సీతారాం ఏచూరి దిట్ట అని సీపీఐ(ఎం) రాష్ట్ర నాయకులు పి.సోమయ్య చెప్పారు. ఎలక్టోరల్ బాండ్స్ ద్వారా బీజేపీ చట్ట విరుద్ధంగా ఆదాయాన్ని సమకూర్చుకోవడాన్ని సవాలు చేస్తూ సుప్రీం కోర్టులో ఏచూరి కేసు వేసిన విషయాన్ని ప్రస్తావించారు. ఆ తర్వాతే ఎలక్టోరల్ బాండ్స్ ద్వారా వివిధ పార్టీలు ఎంత ఆదాయాన్ని సమకూర్చుకున్నాయో వెల్లడిరచాల్సి వచ్చిందన్నారు. వ్యవస్థపై ఆధారపడి చట్టాలు ఉంటాయి తప్ప.. చట్టాలపై ఆధారపడి వ్యవస్థలు ఉండవని చెప్పిన నాయకుడు ఏచూరి అని తెలిపారు. కమ్యూనిస్టులు లేకపోతే ఈ దేశానికి భవిష్యత్ ఉందా? అని నిరూపించిన నేత సైతం ఆయనేనని పేర్కొన్నారు.ఈ సంతాప సభలో సీపీఐ జిల్లా కార్యదర్శి పోటు ప్రసాద్, సీపీఐ(ఎం) జిల్లా కార్యదర్శివర్గ సభ్యులు మాచర్ల భారతి, బుగ్గవీటి సరళ, కళ్యాణం వెంకటేశ్వరరావు, బండి రమేష్, మహిళా సంఘం నాయకురాలు ఏపూరి లత, బీఆర్ఎస్ జిల్లా నాయకులు గుండాల కృష్ణ, కాంగ్రెస్ రైతు నాయకులు నల్లమల వెంకటేశ్వరరావు, తెలంగాణ ప్రజాఫ్రంట్ నాయకులు మచ్చా వెంకటేశ్వర్లు, ఎస్ఎఫ్ఐ పూర్వ విద్యార్థి సంఘం నాయకులు ఎం.సుబ్బారావు, సీపీఐ(ఎం.ఎల్.) న్యూడెమోక్రసీ జిల్లా కార్యదర్శి రాజేంద్రప్రసాద్ తదితరులు పాల్గొన్నారు.